بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి 6 సంచిక 27

వార్షిక చందా 575/-రూ॥

08 జులై, 2021 క్రీ. శ. 08 వఫా 1400 హి. శ.

27 జుల్ ఖఅదా 1442 హి. ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ الَّذِیۡنَ کَفَرُوۡا لَوۡ اَنَّ لَھُمۡ مَّا فِی الۡاَرۡضِ جَمِیۡعًا وَّمِثۡلَہٗ مَعَہٗ لِیَفۡتَدُوۡا بِہٖ مِنۡ عَذَابِ یَوۡمِ الۡقِیٰمَۃِ مَا تُقُبِّلَ مِنۡھُمۡ ۚ وَلَھُمۡ عَذَابٌ اَلِیۡمٌ (سورۃ المائدہ:37)

అనువాదం: అవిశ్వాసమును అవలంభించువారు, భూమినందు ఉన్నదంతయు అదిగాకా అటువంటిది వారికి యున్నను, ధర్మ నిర్ణయ దినము నందు లభించు శిక్షకు బదులుగా వారు చెల్లించినను స్వీకరించబడదు. వారికి చాలా బాధాకరమైన శిక్ష (విధించబడి) ఉన్నది. ( మాయిదా: 37).

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతగొప్ప వినయ విధేయతలను ప్రదర్శించారనగా, నేటికి వారి ఉదాహరణ ప్రపంచ చరిత్రలో మరెక్కడ కనిపించదు.....అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించిన ఈ సమాజికులలో నేడు కూడ అదే స్థాయిలో... నీతి, నిజాయితీల ఉదాహరణలు నాకు కనిపిస్తున్నాయి.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### ఒక స్వచ్ఛమైన, వినమ్రత గల సమాజం:-

ఒక స్వచ్ఛమైన, వినమ్రత గల సమాజాన్నిఅతడు నాకు అనుగ్రహించినందుకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఏదేని పనికోసం, కార్యదీక్షత కోసం నేను వారిని పిలిచినచో వారు ఎంతో త్వరత్వరగా, ఉత్సాహంతో తమ శక్తి, సామర్థ్య ములను కూడగట్టుకొని ఒకరి కంటే మరొకరు ముందుకు రావడాన్ని కూడ నేను గమనిస్తూనే ఉన్నాను. వారిలో స్వచ్ఛత, నిజాయితి కూడ కనిపిస్తుంది. నేను ఏదేని పనికోసం చిన్నపాటి సైగ చేసిన కూడ వారు ఆచరించి చూపుటకు సిద్ధముగా ఉన్నారు. సభ్యులలో తమ ఇమాంను అనుసరించాలి, అనుకరించాలనే ఉత్సాహం, ఉత్తేజం, ఉద్వేగం లేనిచో నిజానికి ఇలాంటి ఒక వర్గం లేదా సమాజం అంత సులువుగా ఏర్పడదు. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అన్ని బాధలను, అన్ని కష్టాలను అనుభవించడానికి వారి సమాజపు బలహీనతలు, భక్తిహీనతలు కూడ ఒక కారణమనే చెప్పుకోవచ్చును. అందుకే వారిని పట్టుకున్న సమయంలో పిత్రస్ వంటి గొప్ప అనుచరుడే తమ నాయకుని, ధర్మ బోధకుని ముందే వారి (అ)ని తిరస్కరించారు. కేవలం తిరస్కరించడమే గాకుండా వారిని మూడుసార్లు శపించారు. మిగిలిన అనుచరులలో అధికులు వారిని వదిలివేసి పారిపోయారు. వారికి భిన్నముగా చూసుకున్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతగొప్ప వినయ విధేయతలను ప్రదర్శించారనగా, నేటికి వారి ఉదాహరణ ప్రపంచ చరిత్రలో మరెక్కడ కనిపించదు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం అన్ని రకాల దు:ఖములను సులువుగా దిగమింగుకున్నారు. అలా వారు ప్రియాతి ప్రియమైన తమ స్వస్థలములను, సంపదలను, స్థిర చర ఆస్తులను, బంధుమిత్రువులను కూడ వదులుకున్నారు. చివరికి తమ ప్రియ ప్రవక్త (స) కోసం తమ ప్రాణాలను కూడ అర్పించుటకు కూడ వెనుకాడలేదు, చింతించలేదు. వారిలో ఉన్నటువంటి ఈ నీతి, నిజాయితీలే చివరికి వారిని విజేయులను చేసింది. అదే విధముగా అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించిన ఈ సమాజికులలో నేడు కూడ అదే స్థాయి లో, వారి సామర్థ్యానికి అనుగుణముగా ఆయా ఉత్సాహం, ఉత్తేజం, నీతి, నిజాయితీల ఉదాహరణలు నాకు కనిపిస్తున్నాయి. ఏ రోజునైతే నేను నసీబైన్ వైపు ఒక బృందాన్ని పంపాలని నిశ్చయించుకున్నానో ఆ నాటి నుండి ప్రతి వ్యక్తి ఈ ధార్మిక సేవ కొరకు తననే నియమించినచో భాగుండేదని భావిస్తున్నారు. ఇతరుల పట్ల అసూయ పడుతున్నారు. అతని స్థానంలో నన్ను పంపినచో నా జన్మ ధన్యమయ్యేదని ఆకాంక్షిస్తున్నారు. అనేక మంది సభ్యులు ఈ ప్రయాణం కొరకు తమకు తాముగా ముందుకు వచ్చారు. వారి వినతులు రావడానికి ముందే నేను ఈ ధర్మసేవకు మిర్జా ఖుదాభక్ష్ గారిని పంపించడానికి ఎన్ను కున్నాను. అదే విధముగా మౌల్వీ కుత్బుద్దీన్ మరియు మియాం జమాలొద్దీన్ గార్లను వారికి సహాయకులుగా పంపాలని నిశ్చయించుకున్నాను. అందుకే నేను జమాఅత్ సభ్యుల వినతులను తిరిగి పంపవలసి వచ్చింది. ఈ ధర్మ సేవ కొరకు ఎంతో స్వచ్ఛత, సంపూర్ణతలతో తమను తాము అంకితం చేసుకున్న సభ్యులందరికి అల్లాహ్ తాలా వారి పవిత్ర సంకల్పాల దృష్ట్యా వారిని వృధా చేయదని, వారు తప్పకుండా వారి స్వచ్ఛతకు అనుగుణముగా ప్రతి ఫలములను పొందుతారని నేను భావిస్తున్నాను. (మల్పూజాత్ సంపుటి 1, పుట 305 – 306, ప్రచురణ 2006).

**రాబోవు కాలంలో ఉర్దూయే భారతదేశపు ప్రధాన భాషగా నిలుస్తుంది. ఇతర ఏ భాష కూడ ఉర్దూకు పోటిగా నిలబడలేదు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇబ్రాహీం అధ్యాయపు 5వ సూక్తి **వమా అర్సల్నా మిన్ రసూలిన్ ఇల్లా బి లిసాని ఖౌమిహీ లియు బయ్యిన లహుం ఫయుజిల్లు ల్లాహు మన్ యషాఉ వ యహ్ది మన్ యషాఉ వహువల్ అజీజుల్ హకీమ్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఇల్లా బిలిసాని ఖౌమిహీ అనే వాక్యానికి కొందరు విశ్లేషకులు "ప్రవక్తపై అవతరించే దైవ వాణులు కేవలం ఆయా ప్రవక్త జాతీయ భాషలోనే అవతరించాలి" అనే అర్థాన్ని వ్రాసారు. కాని ఇది సరికాదు. ఆం వారి జాతీయ భాషలో దైవవాణులు అవతరించినచో బాగుంటుంది. ఎందుకనగా వారి జాతి ప్రజలకు అందించ వలసిన ఆ సందేశం ఇతర భాషలలో అవతరించినచో వారికి ప్రచారం చేయడానికి కష్టతరమవుతుంది. కాని సంకేతాలు, అద్భుతాలు ఇతర భాషలలో అవతరించినచో అందుకు అభ్యంతరం చెప్పవలసిన అవసరం లేదు.

కొందరు వ్యక్తులు ఈ సూక్తిని చూపిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణులపై ఆరోపణలు చేస్తుంటారు. వాస్తవానికి అరబి మరియు ఉర్దూ భాషలలో కాకుండా ఇతర భాషలలో అవతరించిన దైవవాణులు చిహ్నాలు, అద్భుతాలకు సంబంధించినవే. అరబిలో వారి (అ) పై దైవవాణులు అవతరించడానికి గల కారణం అరబి ఇస్లాం యొక్క ధర్మభాష. పైగా అది ముసల్మానుల జాతీయ భాషకూడ. ఉర్దూ భాషలో అవతరించడానికి గల కారణం వారు (అ) మొదట సందేశాన్ని అందించవలసింది ఉర్దూ మాట్లాడేవారికే. (10వ పేజిలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతుడి మంచి గుణాలను గుర్తుచేసుకోవడం:-

(1368) అబుల్ అస్వద్ ఇలా ఉల్లేఖించారు: నేను ఒకసారి మదీనాకు వచ్చాను. ఆ రోజులలో మదీనాలో అంటువ్యాధులు ప్రభలుచున్నాయి. నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్హు ప్రక్కనే కూర్చొని ఉన్నాను. వారి ముందు నుండి ఒక మృతదేహంను తీసుకవెళ్ళుచున్నారు. ఆ మృత దేహంతో ఉన్నవారు అతని మంచి గుణాలను కొనియాడసాగారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు "తప్పక లభించును " అని అన్నారు. ఆ తరువాత వారి రజి ముందు నుండి మరొక మృత దేహాన్ని తీసుకవెళ్ళడం జరిగింది. ఆ మృతుని గూర్చి కూడ మంచిగానే మాట్లాడుకోసాగారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు " తప్పకుండా లభించును " అని అన్నారు. ఆ తరువాత మూడవ మృతదేహాన్ని తీసుకవెళ్ళడం జరిగింది. కాని అతని గూర్చి చెడుగా మాట్లాడుకోసాగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు "తప్పకుండా లభించును" అని అన్నారు. అబుల్ అస్వద్ మరల ఇలా అన్నారు. అప్పుడు నేను ఆశ్చర్యంతో ఓ అమీరుల్మోమినీన్ తప్పకుండా ఏమి లభించును? అని ప్రశ్నించాను. అందుకు వారు రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పలికినట్లు గానే నేను పలికాను. అనగా ఒక ముసల్మానుడి మృతదేహాన్ని చూస్తూ నలుగురు ముసల్మానులు మంచి (గా మాట్లాడుకున్నచో) సాక్ష్యమును ఇచ్చినచో అల్లాహ్ తాలా అతనిని స్వర్గంలో చేర్చును అని అన్నారు. అందుకు మేము ఒకవేళ ముగ్గురే సాక్ష్యమిచ్చినచో? అని అడుగగా, వారు రజి ముగ్గురు ఇచ్చినాకూడా అని అన్నారు. ఒకవేళ ఇద్దరే సాక్ష్యమిచ్చినచో? అని అడుగగా, వారు రజి ఇద్దరు ఇచ్చినా కూడ అని తెల్పుచూ, ఒక్కరి సాక్ష్యమును గూర్చి మేము హుజూర్ (స)ను అడిగి తెలుసుకోలేదు అన్నారు. (సహీ బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఖురైషీయుల మిత్రపక్ష తెగవారైన బనూ బకర్ హుదేబియా ఒప్పందంకు వ్యతిరేకముగా వ్యవహరిస్తూ ముసల్మానుల మిత్రపక్ష తెగ అయినా బనూ ఖుజాఅపై దాడి చేశారు. ఖురైషీయులు ఈ దాడిని ప్రోత్సహిస్తూ బనూ బకర్ తెగవారికి ఆయుధాలను, గుర్రాలను అందజేశారు. వారు హుదేబియా ఒప్పందను గూర్చి ఏ మాత్రం పట్టించుకోలేదు. తరువాత అబూసుఫ్యాన్ మదీనాకు చేరుకొని మరొసారి హుదేబియా ఒప్పందమును వ్రాసుకోవాలని ఆశించాడు. ఇందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు.

హిజ్రి 7వ సంవత్సరం, షఅబాన్ మాసంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను ఒక సైనిక దాడి కొరకు ముప్పై మంది అనుచరులతో తుర్బాలో ఉన్నటు వంటి హవాజన్ తెగకు చెందిన ఒక వంశీయుల వైపు సాగనంపారు. తుర్బా అనేది ఒకలోతట్టు ప్రాంతం. అది మక్కా నుండి రెండు రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది.

హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: ఓ ప్రజలారా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌లో ఉన్నటు వంటి యూదులతో మేము ఇష్టం వచ్చినప్పుడు మిమ్మలను బహిష్కరిస్తాము అనే నిబంధనతో ఖైబర్‌లో ఉండడానికి అనుమతి నిచ్చారు. కాని ఇప్పుడు యూదులు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిపై దాడిచేశారు. వారి భుజాలను నరికివేసారు. కావున ఖైబర్‌లో ఎవరికైన ఆస్తులు ఉన్నచో మీరు త్వరగా వాటిని ఆదీన పర్చుకోండి. ఎందుకనగా నేను యూదులను బహిష్కరిస్తున్నాను అని హెచ్చరించారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురైనారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: నా వద్దకు వ్రాయడానికి కావాలసిన సామాగ్రిని తీసుకరండి. మీరు మర్చిపోకుండా ఉండడం కోసం నేను మీకు కొన్ని విషయాలను వ్రాయిస్తాను అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఆ సమయంలో అక్కడ ఉన్నటు వంటి ప్రజలతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యముతో ఉన్నారు. మన వద్ద దైవ గ్రంథము అనగా పవిత్ర ఖుర్‌ఆన్ ఉన్నది. అది మనకు సరిపోతుంది. అందుకే ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇబ్బంది కల్గించకుండ ఉండడమే బాగుంటుంది అని అన్నారు.

హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివే అంతవరకు, ఇలాంటి ఒక సూక్తిని అల్లాహ్ తాలా అవతరింపజేసినట్లు ప్రజలకు తెలియనే తెలియలేదు అనిపించినది. ఒక రకంగా ప్రజలందరు వారిరజి తోనే ఈ సూక్తిని నేర్చుకున్నారు అని అనిపించసాగింది.

హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని ఎవరైనా తన నోటితో పలికినచో నేను నా ఈ ఖడ్గముతోనే అతని తలను నరికి వేస్తానని హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ప్రకటించు విషయముతో హజ్రత్ ఉమర్ రజి తనకు కలిగిన ఏదో ఆలోచన వలన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము గురించి చాలా పొరపాటు పడ్డారని తెలుస్తుంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు అరబ్బులు మార్గభ్రష్టులైనారు, యూదులుక్రైస్తవులు ఎదురు తిరిగారు, దాంభికము బహిర్గతమయ్యెను.

ఒక వీరుడు దైవమార్గంలో వేసిన ఒక్కొక్క అడుగుకు ఏడు వందల పుణ్యములు వ్రాయబడును. ఇంకా ఏడు వందల స్థాయిలు పెంచబడును, అతని ఏడు వందల తప్పులు క్షమించబడును.

ఏ కాగితములలో పవిత్ర ఖుర్‌ఆన్ సమకూర్చబడెనో అవి హజ్రత్ అబూబకర్ రజి వద్ద వుండెను. తర్వాత అల్లాహ్ తఆలా వారికి మృత్యువు నొసంగెను. అనంతరం అవి హజ్రత్ ఉమర్ రజి వద్ద వుండెను. తర్వాత అల్లాహ్ తఆలా వారికి మృత్యువు నొసంగెను. అనంతరం అవి హజ్రత్ హఫ్స బిన్తె ఉమర్ రజి వద్ద వుండెను. ఇంతకు ముందు ప్రస్తావనలో తెల్పినట్లుగా అనంతరం వారి నుండి హజ్రత్ ఉస్మాన్ రజి తీసుకున్నారు.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 జూన్ 2021, ( 11 ఎహ్‌సాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు పాల్గొన్నటువంటి హుదేబియా ఒప్పందను గూర్చిన ప్రస్తావన కొనసాగినది. నేడు కూడ అదే పరంపర కొనసాగును. ఖురైషీయుల మిత్రపక్ష తెగవారైన బనూ బకర్ హుదేబియా ఒప్పందంకు వ్యతిరేకముగా వ్యవహరిస్తూ ముసల్మానుల మిత్రపక్ష తెగ అయినా బనూ ఖుజాఅపై దాడి చేశారు. ఖురైషీయులు ఈ దాడిని ప్రోత్సహిస్తూ బనూ బకర్ తెగవారికి ఆయుధాలను, గుర్రాలను అందజేశారు. ఈ క్రమంలో వారు హుదేబియా ఒప్పందను గూర్చి ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ సంఘటన జరిగిన తరువాత అబూసుఫ్యాన్ మదీనాకు చేరుకొని మరొసారి హుదేబియా ఒప్పందమును వ్రాసుకోవాలని ఆశించాడు. ఇందుకు అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని విన్నవించుకోగా, హుజూర్ (స) అతని ఏ అభ్యర్థనకు ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు. అందుకని అతడు అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు వద్దకు చేరుకొని ఈ విషయంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడమని కోరుకున్నాడు. కాని వారు రజి కూడ నేను అలా మాట్లాడలేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అబూసుఫ్యాన్ హజ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకొని ఈ విషయంను గూర్చి మాట్లాడగా, అందుకు వారు రజి " ఏమిటి! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నీ గురించి సిఫారిస్సు చేయాలా?. దేవుని ప్రమాణం! నా వద్ద ఒక గడ్డి పోస ఉన్నా కూడ నేను దానితోనే మీతో యుద్ధం చేస్తాను" అని సమాధానం ఇచ్చిపంపారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 735, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2001)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 115, జికర్ ఫతహ్ మక్కా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2012).

మక్కా విజయంను గూర్చి తెల్పుచూ డాక్టర్ అలీ బిన్ సెలాబి గారు ఇలా వ్రాసారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మర్రుజ్జహరాన్ ప్రాంతానికి చేరుకునే సరికి అబూసుఫ్యాన్‌కు తన విషయంలో చింతన కల్గింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న హజ్రత్ అబ్బాస్ రజి అబూసుఫ్యాన్‌కు " నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని అభయంను యాచించుము" అని సలహా ఇచ్చారు. హజ్రత్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు: నేను అబూసుఫ్యాన్‌తో నీకు చెడు జరుగును గాకా!, చూడుము రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లం ప్రజల మధ్యలో ఉన్నారు ” అని అన్నాను. అందుకు అబూసుఫ్యాన్ నాతో నా తల్లి దండ్రులు మీకు అంకితమైపోవును గాకా!, ఈ విపత్తు నుండి బయటపడు మార్గమును నీవే చూపుము అని అన్నాడు. అందుకు నేను దేవుని ప్రమాణం! ఒకవేళ ప్రజలు నిన్ను పట్టుకొని బంధించినచో నిన్ను హతమార్చెదరు. కావున నీవు ఈ గాడిదపై నా వెనుకాల కూర్చొనుము. నేను నిన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళుతాను. నీ కోసం హుజూర్ (స)తో అభయంను అడుగుతాను అని చెప్పగా, అబూసుఫ్యాన్ నా వెనకాల కూర్చున్నాడు. హజ్రత్ అబ్బాస్ రజి మరల ఇలా తెల్పినారు: నేను ముసల్మానులు పెట్టిన మంటల ముందు నుండి వెళ్ళుచుండగా, ఒక్కొక్క మంట ముందు ఉన్న ముసల్మానులు ఇతడు ఎవరు? అని నన్ను అడిగసాగారు. రాత్రి సమయం కావున నలుదిశలలో పెద్ద పెద్ద మంటలు పెట్టారు. కావున నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాడిదపై కూర్చొని వెళ్ళుచుండగా, నన్ను చూసిన వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న హుజూర్ (స) గాడిదపై ప్రయాణం చేస్తున్నారు అని అనుకునే వారు. అలా నేను హజ్రత్ ఉమర్ రజి గుడారం వద్ద ఉన్న మంట ముందు నుండి వెళ్ళుచుండగా, వారు రజి మమ్ములను చూసి ఇతడు ఎవరు? అని అడిగారు. వారు రజి నాకు చాలా దగ్గరిగానే నిలబడి ఉన్నారు. కావున వారు రజి అబూసుఫ్యాన్‌ను చూడగానే ఇతడు అబూసుఫ్యానా? దేవుని శత్రువు. సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కె చెందును. అతడే ఎలాంటి వాగ్దానాలు, ఒప్పందాలు తీసుకోకుండా నీపై మాకు ఆధిక్యతను ప్రసాధించాడు అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ అబ్బాస్ రజి అబూసుఫ్యాన్‌ను లాక్కుంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళారు. అంతలోనే హజ్రత్ ఉమర్ రజి కూడ అక్కడికి చేరుకున్నారు. ఆపై హజ్రత్ ఉమర్ "ఓ రసూలుల్లాహ్! మీరు నాకు అనుమతి ఇచ్చినచో నేను ఇతడి తలను నరికి వేస్తాను" అని విన్నవించుకున్నారు. హజ్రత్ అబ్బాస్ రజి మరల ఇలా తెలిపారు: అప్పుడు నేను "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను ఇతనికి అభయాన్ని ఇచ్చాను" అని విన్నవించుకున్నాను. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి పదే పదే అతనిని హతమార్చుతానని వాదించసాగాడు. అందుకు నేను "ఓ ఉమర్! కాసేపు మౌనంగా ఉండుము. దేవుని ప్రమాణం! ఒకవేళ ఇతడు బనూ అద్ది తెగకు చెందిన వాడైనచో నీవు ఇలా పదే పదే వాదించేవాడివి కాదు కదా!. ఇతడు బనూ అబ్దుల్ మున్నాఫ్ తెగకు చెందిన వాడైనందుకే ఇలా వాదిస్తున్నావు కదా" అని అన్నాను. అందుకు హజ్రత్ ఉమర్ రజి నాతో "ఓ అబ్బాస్! కాసేపు నీవు కూడ మాట్లాడకుండా ఉంటావా!, దేవుని ప్రమాణం! నీవు ఇస్లాంను స్వీకరించినప్పుడు నాకు ఎంతగా సంతోషం కల్గినదనగా, ఒకవేళ నా తండ్రి ఖత్తాబ్ కూడ ఇస్లాం స్వీకరించినచో నాకు అంత సంతోషం కల్గేదికాదు. పైగా ఖత్తాబ్ ఇస్లాంను స్వీకరించుట కంటే, విశ్వసించుట కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నీవు ఇస్లాంను స్వీకరించడం వలనే ఎక్కువ సంతోషం కల్గిందనే విషయం కూడ నాకు తెలుసు" అని అన్నారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబ్బాస్ రజి! అబూసుఫ్యాన్‌ను ఇక్కడి నుండి తీసుకవెళ్ళుము. ఉదయం వేళ తీసుక రమ్ము అని ఆదేశించారు. (ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి రచయిత అలీ ముహమ్మద్ సెలాబి, పుట 51, దారుల్ మాఅరుఫ బెహ్‌రూత్ 2007).

మొత్తానికి హజ్రత్ అబ్బాస్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల మధ్య వాడివేడిగా వాదనలు జరిగాయి. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ రజితో మంచిది! నీవు అతనికి అభయాన్ని ఇచ్చినచో ఇక్కడి నుండి తీసుకవెళ్ళుము, అతడిని ఏమి చేయకుము కాని ఉదయం వేళ తీసుకొని రమ్ము అని చెప్పి పంపించారు.

అబూబకర్ బిన్ అబ్దుర్రహ్మాన్ ఇలా ఉల్లేఖించారు: హిజ్రి 7వ సంవత్సరం, షఅబాన్ మాసంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను ఒక సైనిక దాడి కొరకు ముప్పై మంది అనుచరులతో తుర్బాలో ఉన్నటు వంటి హవాజన్ తెగకు చెందిన ఒక వంశీయుల వైపు సాగనంపారు. తుర్బా అనేది ఒకలోతట్టు ప్రాంతం. అది మక్కా నుండి రెండు రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. రెండు రోజుల ప్రయాణం అని తెల్పినప్పుడు అది ఆ కాలంలో గుర్రాలు లేదా ఒంటెల ద్వారా చేసే ప్రయాణం దూరమని అర్థం. బురైదహ్ అస్లమీ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ మైదానంలోకి చేరుకున్న తరువాత ఇస్లామీయ పతాకంను హుజూర్ (స) హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2012)(ప్రాంగ్ సీరత్ పుట 75, జైరే లఫ్జ్ తుర్బా, జవార్ అకాడమీ కరాచీ 2003).

జీవిత చరిత్ర గ్రంథాలలో ఈ విధముగా లిఖించబడి యున్నది. మొట్టమొదటి సారిగా ఖైబర్ యుద్ధంలో పతాకమును గూర్చి ప్రస్తావన వస్తుంది. అంతకు ముందు చూసినచో జెండాను గూర్చిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇక్కడ కొనసాగుచున్న ప్రస్తావన ఏమిటినగా, బురైదహ్ అస్లమీ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ ప్రాంతానికి చేరుకున్న తరువాత హుజూర్ (స) ఇస్లామీయ జెండాను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు అప్పగించారు. ఇందుకు వివరణగా జీవిత చరిత్ర గ్రంథాలలో ఇలా గలదు. కేవలం ఖైబర్ యుద్ధంలోనే మొట్టమొదటి సారిగా చాలా పెద్ద పతాకమును ఏర్పాటు చేయడం జరిగింది. అంతకు ముందు చిన్న చిన్న జెండాలనే ఉపయోగించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నలుపు రంగులో ఉండేది. ఆ పతాకమును విశ్వాసుల తల్లి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా దుప్పటితో తయారు చేశారు. ఆ పతాకము పేరు ఉఖాబ్. హుజూర్ (స) వద్ద మరొక పతాకము ఉండేది. అది తెల్లటి రంగులో ఉండేది. దానిని హజ్రత్ అలీ రజికు ఇచ్చేవారు. ఇక్కడ మొదట హజ్రత్ ఆయిషా రజి దుప్పటితో తయారు చేసిన నలుపు రంగు పతాకమును గూర్చిన ప్రస్తావన ముందుగా వచ్చినది. మరల తెలుపు రంగులో ఉన్నటువంటి రెండవ పతాకమును గూర్చి ప్రస్తావన వస్తుంది. దానిని హుజూర్ (స) హజ్రత్ అలీ రజికు ఇచ్చేవారు. ఒక పతాకమును హుజూర్ (స) హజ్రత్ హుబ్బాబ్ బిన్ ముంజిర్‌కు, మరొక పతాకము హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజికు ఇచ్చినట్లు ప్రస్తావన వస్తుంది. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ ప్రాంతానికి చేరుకున్నాక హుజూర్ (స) తలకు ఒకభాగంలో తీవ్ర నొప్పి కల్గింది. అందుకని హుజూర్ (స) బయటికి రాలేక పోయారు. ఆ స్థితిలో హుజూర్ (స) తమ పతాకమును ముందుగా హజ్రత్ అబూబకర్ రజికు ఇచ్చారు, ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజికు ఇచ్చారు. ఆ రోజు చాలా భీకరముగా యుద్ధం జరిగింది. కాని ముసల్మానులు ఖైబర్ కోటలను జయించలేక పోయారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఎవరి ద్వారా అల్లాహ్ తాలా ఈ కోటలపై విజాయాన్ని అందించునో అతనికి నేను రేపు నా పతాకమును అందించెదను" అని తెలిపారు. కావున మరుసటి రోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహ వసల్లం తమ పతాకమును హజ్రత్ అలీ రజికి అప్పగించారు. చివరికి అల్లాహ్ తాలా వారి హస్తాల ద్వారా విజయాన్ని చేకూర్చినాడు.

(సేకరణ: సబీలుల్ హుదా వ ర్రిషాద్ సంపుటి 5, పుట 120,124,125, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా ఉల్లేఖించారు: నేను "హుజూర్ (స) ఖైబర్‌లో ఉన్నటు వంటి ఖర్జూరపు తోటలను ఏ నిబంధనల మేరకు యూదులకు అప్పగించారు?" అని ఇబ్నే షఅబ్ జుహ్‌రిని అడిగి తెలుసుకోగా, అందుకు జుహ్‌రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం చేసి ఖైబర్‌ను జయించారు. ఫలితముగా వైభవోపేతుడైన అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖైబర్ సిరి సంపదలను బహుమానముగా అనుగ్రహించాడు. ఆ మొత్తం సంపదలోని 5వ భాగం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రత్యేకం. ఆ సంపదను హుజూర్ (స) ముసల్మానులలో పంచిపెట్టారు. యూదులు యుద్ధం తరువాత దేశ బహిష్కరణకు గురైనారు. కావున వారు తమ కోటల నుండి క్రిందికి దిగి వచ్చారు. యుద్ధంలో ఓడిపోయినందున బహిష్కరించ బడ్డారు, కావున వారు కోటలో నుండి బయటికి వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి ఇలా అడిగారు: ఒకవేళ మీరు ఈ తోటలలో పనిచేయుటకు సిద్ధముగా ఉన్నచో ఈ తోటలలో వచ్చే ఫలములను మీ మధ్యలో మరియు మా మధ్యలో పంపకాలు చేస్తాము. అందుకు సిద్ధమైనచో ఈ తోటలను మీకు అప్పగిస్తాము అనగా ఒకవేళ మీరు ఇక్కడే ఉండాలనుకున్నచో కౌలుదారులుగా పని చేయండి, అప్పుడు మీరు ఇక్కడ ఉండడానికి అల్లాహ్ కోరిక మేరకు నేను మీకు అనుమతి ఇస్తాను అని అన్నారు. అందుకు యూదులు సంఘీభావమును తెలిపారు. అలా యూదులు ఆయా తోటలలో ఉంటూ పనులు చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజిను ఆయా తోటల ఫలములను పంపకాలు చేయుటకు ఖైబర్ పంపించేవారు. యూదులకు పండ్లను పంపకాలు చేయుటలో వారు చాలా

న్యాయబద్ధముగా వ్యవహరించేవారు. అంతేగాని మంచి పండ్లను తమ కోసం తీసుకొని చెడు పండ్లను యూదులకు పంచేవారు కాదు. న్యాయబద్ధముగా పంపకాలు చేసేవారు. తరువాత కాలంలో అల్లాహ్ తాలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మరణంను ప్రసాదించినప్పుడు హజ్రత్ అబూబకర్ రజికూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో వ్యవహరించిన విధముగానే వ్యవహరించారు. హజ్రత్ ఉమర్ రజి కూడ తమ ఖిలాఫత్ ప్రారంభపు కాలంలో తమ పూర్వికులు వ్యవహరించి నట్లుగానే వ్యవహరించారు. కాని తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ రజికు "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మరణానికంటే ముందు అనారోగ్యానికి గురైన రోజులలో అరబ్ ద్వీపంలో రెండు ధర్మాలు ఒకటిగా కలిసి ఉండలేవు అని తెల్పినట్లు" తెలిసింది. అందుకని హజ్రత్ ఉమర్ రజి ఆ విషయ వాస్తవాలను పరిశీలించగా, వారికి రజి ఆ వాస్తవం తెలిసిపోయింది. అందుకని వారు రజి ఖైబర్‌లో ఉన్నటువంటి యూదులకు ఈ విధముగా లేఖ వ్రాసారు: వైభవోపేతుడైన అల్లాహ్ మిమ్ములను ఖైబర్ నుండి బహిష్కరించాలని ఆదేశించాడు. పైగా అరబ్ ద్వీపంలో రెండు ధర్మాలు కలిసి ఉండలేవని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా కూడ నాకు తెలిసింది. కావున యూదులలో ఎవరికైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమైన వాగ్దానాలు చేసినచో వారు నా వద్దకు రండి, నేను వాటిని అమలు పరుస్తాను. ఎవరికైతే ఎలాంటి వాగ్దానాలు చేయలేదో వారు బహిష్కరణకు సిద్ధముగా ఉండండి. ఒకవేళ ఎవరైన ఏమైన వాగ్దానాలను పొందినచో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరికైన శాశ్వతముగా ఉండడానికి అనుమతి నిచ్చినచో వారు రండి, వారికి నేను కూడ అనుమతి ఇస్తాను, ఎవరికైతే అనుమతి లభించలేదో వారు ఖైబర్‌ను వదిలి వెళ్ళు టకు సిద్ధముగా ఉండండి అని లేఖ వ్రాసారు. అలా ఎలాంటి అనుమతులు లేని యూదులను హజ్రత్ ఉమర్ రజి బహిష్కరించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ రజిలతో కలసి ఖైబర్‌లో ఉన్నటు వంటి మా ఆస్తులను చూడడానికి వెళ్ళాము. అక్కడికి చేరుకొన్న తరువాత మేము విడిపోయి మా ఆస్తుల వద్దకు వెళ్ళిపోయాము. రాత్రి వేళ నేను నిద్రిస్తున్న సమయంలో నాపై దాడి జరిగింది. నా భుజాలు రెండు తెగిపోయాయి. ఉదయం కాగానే నా ఇద్దరు మిత్రులు అరుస్తూ నా వద్దకు వచ్చి నీపై ఎవరు ఇలా దాడి చేశారు ? అని అడిగారు. అందుకు నేను నాకు తెలియదని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు నా భుజాలకు కట్టుకట్టి నన్ను హజ్రత్ ఉమర్ రజి వద్దకు తీసుకవెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి నన్ను చూసి ఇది యూదుల పనియే అని అన్నారు. ఆ తరువాత వారు అనగా హజ్రత్ ఉమర్ రజి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుటకు నిలబడినారు. ఆపై ఇలా అన్నారు: ఓ ప్రజలారా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌లో ఉన్నటు వంటి యూదులతో మేము ఇష్టం వచ్చినప్పుడు మిమ్ములను బహిష్కరిస్తాము అనే నిబంధనతో ఖైబర్‌లో ఉండడానికి అనుమతి నిచ్చారు. కాని ఇప్పుడు యూదులు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిపై దాడిచేశారు. వారి భుజాలను నరికివేసారు. మీకు కూడ ఈ విషయం తెలిసిందే. ఇంతకు ముందు అన్సార్‌లపై కూడ ఇలాంటి దాడులు చేశారు. ఇది వారు, వారి మిత్రులు చేస్తున్న పని అని నిర్ధారించుటలో మాకు ఎలాంటి అనుమానం లేదు. అక్కడ వారు కాకుండా మనకు మరెవరు కూడ శత్రువులు లేరు. కావున ఖైబర్‌లో ఎవరికైన ఆస్తులు ఉన్నచో మీరు త్వరగా వాటిని ఆదీన పర్చుకోండి. ఎందుకనగా నేను యూదులను బహిష్కరిస్తున్నాను అని హెచ్చరించారు. అలా వారు రజి యూదులను ఖైబర్ నుండి వెళ్ళగొట్టారు. అబ్దుల్లాహ్ బిన్ మక్నఫ్ ఇలా ఉల్లేఖించారు: యూదులను ఖైబర్ నుండి వెళ్ళగొట్టడం కోసం హజ్రత్ ఉమర్ రజి స్వయముగా కొంత మంది అన్సార్‌లను మరియు ముహాజిర్లను తమ వెంట తీసుకొని వెళ్ళారు. వారిలో హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ రజి మరియు హజ్రత్ యజీద్ బిన్ సాబిత్ రజిలు కూడ వారితో కలిసి వెళ్ళారు. హజ్రత్ జబ్బార్ రజి మదీనా ప్రజల కొరకు ఖైబర్ పండ్లను పంపకాలు చేయుటకు నియమించబడ్డారు. అలా వారు వారి రజి అకౌంటెంట్ అని అర్థం. వారు ఇరువురు ఖైబర్ తోటల పండ్లను గతంలో జరిపిన విధముగా పంపకాలు జరిపారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 710, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ హాతిబ్ రజి ఒక మహిళ ద్వారా మక్కా వారికి ఒక లేఖను పంపు విషయంలో కూడ హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన వస్తుంది. ఈ ఘటన ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యముగా సిద్ధము చేస్తున్న ఏర్పాట్లను గూర్చి తెల్పుచూ ఒక మహిళ ద్వారా మక్కాలోని అన్యారాధులకు వారు రజి ఒక లేను పంపించారు. అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ విషయాన్ని తెల్పినాడు. హుజూర్ (స) ఆ ఉత్తరాన్ని తీసుకరావడం కోసం హజ్రత్ అలీ రజిను పంపించారు. ఆ మహిళ మార్గమధ్యలోనే పట్టుబడింది. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హాతిబ్ రజిను ఇలా ఎందుకు చేశావు ? అని అడిగినప్పుడు, వారు రజి అందుకు గల కారణాన్ని తెలియజేశారు. ఆపై తమ విశ్వాసంను గూర్చి తెలియజేస్తూ తమ విశ్వాసంలో ఎలాంటి హెచ్చుతగ్గులు లేవని, తనది పటిష్టమైన విశ్వాసమని విన్నవించుకున్నారు. అంతేగాకా హజ్రత్ హాతిబ్ రజి తమ విశ్వాస పటిష్టతను కూడ ప్రదర్శించారు. అప్పుడు వారి విశ్వాసాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అంగీకరించారు. కాని ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి " ఓ రసూలుల్లాహ్ ! మీరు నాకు అనుమతి ఇవ్వండి, నేను ఈ దాంబికుడి తలను నరికి వేస్తాను" అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) చూడు ఉమర్! అతడు బదర్ యుద్ధంలో పాల్గొన్నాడు. బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిని అల్లాహ్ తాలా ప్రత్యేక దృష్టితో చూశాడు. ఆపై మీరు మీ ఇష్టానుసారం నడుచుకోండి, మీతో ఏదైన పొరపాటు జరిగినా కూడ నేను దానిని మన్నించి మీ పొరపాటును క్షమిస్తాను అని అన్నాడు కదా! అని తెలిపారు.

(బుఖారి, కితాబుల్ ముఘాజీ, బాబ్ ఘజ్వాల్ ఫతహ్, హదీస్ 4247).

మరొక సంఘటన కూడ గలదు. ఈ ఘటనకు హజ్రత్ ఉమర్ రజితో ప్రత్యక్షముగా ఎలాంటి సంబంధము లేదు, కాని మధ్యలో హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన వస్తుంది కావున ఇక్కడ కూడ తెల్పుచున్నాను. హజ్రత్ అబూ ఖతాదహ్ రజి ఇలా తెల్పుచున్నారు: హునైన్ యుద్ధంలో నేను ఒక ముసల్మానుడిని చూశాను. అతడు ఒక అన్యారాధుడితో విరోచితముగా పోరాడుచున్నాడు. మరొక అన్యారాధుడు చాటుగా దాచుకొని మోసపూరితముగా ఆ ముసల్మానుడిపై దాడి చేసి హతమార్చాలని చూస్తున్నాడు. ఆ దృశ్యాన్ని చూసి నేను ఆ ముసల్మానుడిపై దాడి చేయాలనుకున్న వ్యక్తి వద్దకు చేరుకొని అతడిని గట్టిగా పటుకున్నాను. అప్పటికే అతడు నన్ను హతమార్చుటకు తన చేతిని ఎత్తినాడు. అంతలోనే నేను అతడి చేతిని నా ఖడ్గంతో నరికివేశాను. ఆ తరువాత కూడ అతడు నన్ను ఎంత గట్టిగా బిగిసి పట్టుకున్నాడనగా, ఏం చేయాలో నాకు అర్థం కాలేదు. కాని కొద్ది సేపటికే అతడు బలహీనుడై నన్ను వదిలి వేశాడు. అప్పుడు నేను అతడిని నెట్టివేసి ఆపై హతమార్చినాను. మరోవైపు ముసల్మానులు ఓడిపోయి పరుగులు తీస్తున్నారు. నేను కూడ వారితో పాటు పారిపోయాను. కొంత మందితో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కూడ ఉండడాన్ని నేను చూసి వారితో ఈ ముసల్మానులకు ఏమైంది? అలా పారిపోవుచున్నారు అని అడిగాను. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇది దేవుని అభీష్టం కావచ్చును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ప్రజలు మరల పరుగెత్తుకుంటూ వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: ఎవరైతే ఫలాన వ్యక్తిని తానే హతమార్చినట్లు ఆధారాలు చూపుతారో అట్టి మృతుడి సామాగ్రి అంతయు అతనికే చెందుతుందని ప్రకటించారు. అప్పుడు నేను హతమార్చిన వ్యక్తికి సాక్షాలను వెదకడానికి ప్రయత్నించాను. కాని నాకు సాక్ష్యము ఇవ్వడానికి ఎవరు దొరకలేదు. అందుకని నేను కూర్చుండిపోయాను. ఆ తరువాత నాకు గుర్తుకు రాగా, నేను ఆ హత్యోదాంతంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వినిపించాను. అప్పుడు హుజూర్ (స) ప్రక్కన కూర్చొని ఉన్నటు వంటి ఒక వ్యక్తి "వీరు ఏ వ్యక్తిని హత్యచేశారని అంటున్నారో ఆ వ్యక్తి సామాగ్రి నా వద్దనే ఉన్నది. కావున మీరు(స) అతనికి ఈ సామాగ్రికి బదులుగా ఎంతో కొంత నగదును నిర్ణయించి అతనిని ఒప్పించండి" అని హుజూర్ (స)ను కోరుకున్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి కల్పించుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సాధారణ ఖురైషీయుడికి ఆ సామాగ్రిని ఇచ్చి, అల్లాహ్ మరియు అతని రసూలుల్లాహ్ వైపుగా పోరాడుచున్న దైవసింహాలలో ఒక సింహానికి ఏమి ఇవ్వకుండా వదిలి వేయడం అనేది ఎన్నడు జరుగదు అని అన్నారు. హజ్రత్ అబూఖతాదహ్ రజి ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి నాకు ఆ సామాగ్రిని ఇప్పించారు. నేను ఆ సామాగ్రితో ఒక చిన్న ఖర్జూరపు తోటను కొనుగోలు చేశాను. ముసాల్మానుడినైన తరువాత నేను ఆస్థిని సంపాదించుకోవడం ఇదే మొదటి సారి. (సహి బుఖారి,

కితాబుల్ ముఘాజి, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా వ యౌమ హునైన్ హదీస్ 4322)

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు: మేము హునైన్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు హజ్రత్ ఉమర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో తాను మూర్ఖత్వపు కాలంలో మొకుకున్న మొక్కును అనగా ఏతికాఫ్‌ను గూర్చి అడిగితెలుసుకున్నారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని తీర్చమని సలహా ఇచ్చారు. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా వ యౌమ హునైన్ హదీస్ 4320) అది మూర్ఖత్వపు కాలపు మొక్కు అయినను ఆ మొక్కును తీర్చమన్నారు. ఇస్లాం బోధనల పరిదిలో ఉన్నటు వంటి ఏ మొక్కునైన తప్పకుండా పూర్తి చేయాలి. ఇది దానికి తోడుగా ఒక నిబంధన కూడ ఉన్నది.

తబూక్ యుద్ధంలో హజ్రత్ ఉమర్ రజి పాత్రను గూర్చి మనకు ఈ విధముగా తెలుస్తుంది. తబూక్ యుద్ధం కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చందాలను ప్రోగుచేయుటకు ఒక ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ఈ విషయములో తనను గూర్చి హజ్రత్ ఉమర్ రజి ఇలా తెల్పుచున్నారు: దానధర్మాలు చేయండని ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఉపదేశించారు. ఆ సమయంలో నా వద్ద నగదు ఉన్నందున ఈ రోజు నేను హజ్రత్ అబూబకర్ రజి కంటే ఎక్కువగా దానధర్మము చేసి, వారి రజి కంటే ముందంజలో ఉండ వచ్చునని నేను భావించుకున్నాను. అందుకని నా వద్ద ఉన్న నగదులో సగం నగదును తీసుకొని వచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో ఏమైన వదిలి వచ్చావా? అని నన్ను అడిగారు. అందుకు నేను ఇక్కడి తీసుక వచ్చినంత నగదును ఇంట్లో వదిలి వచ్చాను అని సమాధానం ఇచ్చాను. హజ్రత్ అబూబకర్ రజి తన వద్ద ఉన్నదంతయు తీసుకొని వచ్చారు. నేను మాత్రం కేవలం సగం ధనమునే తీసుకొని వచ్చాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను ఇంట్లో కుటుంబ సభ్యుల కోసం ఏమైన వదిలేసి వచ్చావా? అని అడిగారు. అందుకు వారురజి నేను నా కుటుంబ సభ్యుల కోసం అల్లాహ్ మరియు అతని ప్రవక్తను వదిలి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా అన్నారు: ఇకపై నేను ఎన్నడు ఏ విషయంలో కూడ హజ్రత్ అబూ బకర్ రజి కంటే ముందంజలో ఉండలేను అని గ్రహించాను. (సునన్ అబూదావూద్, కితాబుల్ జకాత్ బాబ్ ఫిరుఖ్సతు ఫి జాలిక హదీస్ 1678)

ఈ ఘటననే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఒక యుద్ధంను గూర్చి హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఎల్లప్పుడు నాకంటే ముందే ఉంటాడు అనే ఆలోచన ఒకసారి కల్గింది. కాని ఈ రోజు నేను వారి కంటే ముందంజలో ఉంటాను అని భావించాను. ఇలా ఆలోచిస్తూనే నేను ఇంటికి వెళ్ళిపోయాను. నా వద్ద ఉన్నటు వంటి నగదులో నుండి సగం నగదును తీసుకవచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించాను. ఆ కాలం ఇస్లాం కొరకు చాలా కఠినమైన కాలం. అయినా కూడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు తన వద్ద ఉన్న నగదు మొత్తాన్ని తీసుకొని వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అప్పగించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూబకర్ ! ఇంట్లో ఏమైన వదిలి వచ్చావా? అని అడిగారు. అందుకు వారు రజి అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)ను వదిలి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు: ఆ సమాధానం విన్న తరువాత నాకు చాలా సిగ్గువేసింది. ఆపై మనస్సులో ఈ విధముగా ఆలోచించాను. ఈ రోజు నేను చాలా ప్రయత్నం చేసి అబూబకర్ రజి కంటే ముందంజలో ఉండాలని భావించాను. కాని ఈ రోజు కూడ వారు రజి నా కన్న ముందంజలోనే ఉన్నారు అని అర్థమైపోయింది. (ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ (3) అన్వారుల్ ఉలూమ్ సంపుటి 11, పుట 577).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: ఒకానొక కాలంలో ప్రజలు దేవుని ధర్మస్థాపన కొరకు తమ ప్రాణాలను మేకలు, గొర్రెల వలే అర్పించుటకు సిద్ధముగా ఉండేవారు. ఇక ఆర్థిక సహాయం విషయానికి వచ్చినచో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాల అన్‌హు ఒకటి కంటే అనేక సార్లు తమ ఇంటి సామాగ్రి యంతయు తీసుకవచ్చి దైవ మార్గంలో అర్పించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పుచున్నారు: ఒక్కసారి కాదు, ఒకటి కంటే అనేకసార్లు. చివరికి సూదిని కూడ తమ ఇంటో వదలి పెట్టలేదు. అదే విధముగా హజ్రత్ ఉమర్ రజి కూడ తమ శక్తి సామార్థ్యములకు అనుగుణముగా అర్పించారు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ వారి స్థాయికి స్థోమతకు తగినట్లుగా అర్పించారు. అలా హాజల్ ఖియాసి అలా ఖద్‌రి మరాతిబ్. ఇతర అనుచరులందరు కూడ తమ ప్రాణాలను, ధనమును దైవ మార్గంలో ఖర్చు చేయుటకు ఎల్లవేళల సిద్ధముగా ఉండేవారు. ఒకరు వారు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కాలానికి చెందిన కొందరు జమాఅత్ సభ్యులను గూర్చి ఇలా తెలిపారు: ఒకరు వారు. అనగా మేము ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతను ఇస్తామని బైఅత్ చేస్తారు, వాగ్దానాలు చేస్తుంటారు, కాని సహాయ, సహాకారాల కోసం పిలుపు నిచ్చినప్పుడు తమ జేబులను అంటిపెట్టుకొని కూర్చుంటారు. ఇలాంటి ప్రాపంచిక ప్రేమతో ఎవరైన ధార్మిక లక్ష్యమును సాధించగలరా?. ఇలాంటి ప్రజల వలన ప్రవక్తలకు ఏమైన ప్రయోజనం చేకూరుతుందా?. ఏ మాత్రం చేకూరదు. ఏ మాత్రం చేకూరదు. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ (ఆలే ఇమ్రాన్:93) అనగా ఎప్పటివరకైతే మీరు మీకు అతి ప్రియమైన దానిని దైవ మార్గంలో ఖర్చుచేయరో అప్పటి వరకు మీరు పుణ్యంను పొందలేరు. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 40, అనుబంధం).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు, హుజూర్ (స) మృతి చెందినప్పుడు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఏ విధముగా వ్యవహరించారు అనే విషయంను తెల్పు కథనాలు ఈ విధముగా గలవు: హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆఖరి క్షణాలు సమీపిస్తున్నాయి. ఆ సమయంలో హుజూర్ (స) ఇంట్లో కొందరు అనుచరులు కూడ ఉన్నారు. వారిలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కూడ ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: రండి! నేను మీకు ఒక విషయాన్ని వ్రాయిస్తాను, దాని ప్రకారం అనుసరించినచో మీరు ఎన్నడు మార్గభ్రష్టులు కారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యపు చివరి రోజులకు చెందిన విషయమిది. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యానికి గురైనారు, మీ వద్ద ఖుర్‌ఆన్ మజీద్ కూడ ఉన్నది. మీ కొరకు దైవ గ్రంథము సరిపోతుంది అని హుజూర్ (స) చుట్టూ కూర్చున్న వారితో అన్నారు. కాని ఇంట్లో కూర్చున్న వారిలో విభేదాలు తలెత్తాయి, పదే పదే వాదించు కోసాగారు. అనగా చర్చించుకోసాగారు. ఫలితముగా అక్కడ ఉన్నవారిలో కొందరు పెన్ను, కాగితంను తీసుకరండి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు కొన్ని విషయాలను వ్రాయిస్తారు, వాటి తరువాత మీరు మార్గభ్రష్టులు కాలేరు అని వాదించ సాగారు. కాని మరి కొందరు మాత్రం హజ్రత్ ఉమర్ రజి తెల్పినట్లుగా హుజూర్ (స)కు ఇబ్బంది కల్గించకండి అని మాట్లాడారు. అలా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద వాడి వేడిగా చర్చించుకోవడం, వారిలో విభేదాలు రావడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి అన్ని అన్నారు. (సహి ముస్లిం కితాబుల్ వసియ్యత్ బాబుల్ వసియ్యత్ లిమన్ లైస లిహి షైఇన్ యువస్సి ఫిహీ హదీస్ 4234).

ఇది ముస్లింకు చెందిన కథనము. కాని మరికొంత వివరణాత్మక కథనము బుఖారిలో గలదు. ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు: వారికి హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి తెల్పినట్లుగా పేర్కొన్నారు. వారు రజి ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురైనారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: నా వద్దకు వ్రాయడానికి కావాలసిన సామాగ్రిని తీసుకరండి. మీరు మర్చిపోకుండా ఉండడం కోసం నేను మీకు కొన్ని విషయాలను వ్రాయిస్తాను అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఆ సమయంలో అక్కడ ఉన్నటు వంటి ప్రజలతో : దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యముతో ఉన్నారు. మన వద్ద దైవ గ్రంథము అనగా పవిత్ర ఖుర్‌ఆన్ ఉన్నది. అది మనకు సరిపోతుంది. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇబ్బంది కల్గించకుండ ఉండడమే బాగుంటుంది అని అన్నారు. ఈ విషయంలో అక్కడ ఉన్న వారిలో విభేదాలు తలెత్తాయి. అల్లరి ఎక్కువైనది. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మీరు ఇక్కడి నుండి లేచి వెళ్ళిపోండి, నా వద్ద తగువులాడు కోకండి అని అన్నారు. అందుకు హజ్రత్ ఇబ్నే

అబ్బాస్ రజి బయటికి వెళ్ళిపోయారు. మరల వారు రజి ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్రాయించకుండా అడ్డుకోని చాలా పెద్ద నష్టాన్ని కల్గించారు.

(సహి బుఖారి, కితాబుల్ ఇల్మ్ బాబ్ కితాబుల్ ఇల్మ్. హదీస్ 114).

ఈ సంఘటనను విశ్లేషిస్తూ హ్రజత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలి ఉల్లా షా రజి గారు ఈ విధముగా వ్రాసారు: అందులోని కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించెదను. లా తజిల్లూ బఅదహు ఇవి హదీస్ పదాలు. ఈ పదాలు మనకు తెలియజేయు విషయమేమనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ మరణ ఘడియలలో కూడ లా తజిల్లూ బఅదహు దీని తరువాత మీరు మార్గభ్రష్టులు కాలేరు అనే చింతన ఉండేది. బహుశా మీరు ఆ విషయాలను మరిచి పోవచ్చును. అందుకే వాటిని గుర్తుంచుకోవడం కోసం నేను వ్రాయిస్తున్నాను. జ్వలాల్ అనే పదానికి మర్చిపోవడం మరియు దారి మరిచిపోయి వేరొక దారిని అనుసరించడం అనే అర్థాలు కూడ ఉన్నాయి. ఘలబహుల్ వజఉ అనగా వారిని అనారోగ్యము నిస్సహాయులను చేసింది. కావున బాధ అధికము కావచ్చును. అను పదాలను హ్రజత్ ఉమర్ రజి పలికారు. ఇవి వారి మాటలు. షా రజి గారు మరల ఇలా వ్రాసారు: హుజూర్ (స) మృతి చెందుతారనే ఊహ కూడ హ్రజత్ ఉమర్ రజికు రాలేదు. ఇందనా కితాలుల్లహి హస్బునా హ్రజత్ ఉమర్ రజి ఈ పదాలను ఎందుకు పలికినాడు అనగా, అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో మా పర్రత్‌నా ఫిల్ కితాబి మిన్ షైన్ (అల్ అన్ఆమ్: 39). ఈ సూక్తి అన్ఆమ్ అధ్యాయములో ఉన్నది. తిబ్‌యానన్ లి కుల్లి షైయిన్ (అన్నహల్: 90) అనగా ఈ గ్రంథములో అన్ని విషయాలు ఎంతో స్పష్టముగా వివరించబడ్డాయి. మేము ఇందులో ఏ విషయాన్ని ప్రస్తావించకుండా వదలలేదు. మరల ఇలా వ్రాసారు: లా యన్‌బఘీ ఇంది త్తనాజుఉ అనగా హ్రజత్ ఉమర్ రజి మనస్థత్వం వలే మనస్థత్వం కల్గిన కొందరు ఈ సమయంలలో బాధపెట్టడం సరికాదని అన్నారు. మరికొందరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాన్ని తప్పకుండా పాటించాలి. అందుకే మీరు పెన్ను మరియు కాగితాన్ని తీసుకరండి అని అన్నారు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అక్కడి నుండి వెళ్ళిపొమ్మని ఆదేశించారు. అలా వారి మధ్య వాధనలు వాడివేడిగా జరుగడంతో మీరు నా వద్ద అల్లరి చేయకండి, మీరు ముందుగా ఇక్కడి నుండి వెళ్ళిపోండి అని అన్నారు. ఈ విషయం ద్వారా తెలియునదేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ స్థితిలో కూడ దైవ గ్రంథము పట్ల ఎంతటి నమ్మకం, విశ్వాసం ఉన్నదనగా, హ్రజత్ ఉమర్ రజి అభిప్రాయమును విన్న తరువాత పెన్ను, కాగితాన్ని తెప్పించాలని భావించలేదు. మరల ఇలా వ్రాసారు: బుఖారికి చెందిన ఇతర కథనాల ద్వారా తెలియు విషయమేమనగా, ఈ ఘటన జరిగిన తరువాత కొన్ని రోజుల వరకు కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతోనే ఉన్నారు. ఆ రోజు మరికొన్ని వీలునామాలను కూడ వ్రాయించారు. కాని మార్గం తప్పిపోకుండా ఉండడానికి వ్రాయించాలనే ఆలోచనను మరల వ్యక్తపరచలేదు. దీని ద్వారా తెలియునదేమనగా ఏ విషయాలను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్రాయించాలని భావించారో ఆ విషయాలు ముందు నుండి దైవ గ్రంథములో ఉన్నాయి. కావున బహుశా హుజూర్ (స) పవిత్ర ఖుర్ఆన్‌తో అనుబంధాన్ని పెంచుకోమ్మని సూచించాలని భావించవచ్చును. కాని హ్రజత్ ఉమర్ రజి ఆ విషయాన్ని గుర్తుచేయడం వలన ఆం హ్రజత్ సల్లల్లాలహు అలైహి వసల్లం హ్రజత్ ఉమర్ రజి అభిప్రాయాన్ని బలపరుస్తూ మౌనంగానే ఉండిపోయారు. ఇది వర్ణణాతీతమైన గొప్ప అరుదైన గౌరవం. కాని పేరుగాంచిన ఉలమాలు ఈ గౌరవాన్ని పట్టించుకోలేదు. షా గారు మరల ఇలా వ్రాసారు: ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పవిత్ర ఖుర్ఆన్ పట్ల ఇంత గొప్ప అరుదైన గౌరవం ఉన్నది. కాని ఉలమాలు దానిని లెక్కచేయలేదు. వారు ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరిచి దానినే దైవవాణిగా భావిస్తుంటారు. మరల షా గారు ఈ విధముగా వ్రాసారు: ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ పావనమైన ఆదర్శమును మనం ఎన్నడు మరువకూడదు. దైవ గ్రంథము ముందు ఇతర ఆదేశాలన్ని నిరర్థకంబే అనబడుతాయి. (సహి బుఖారి, కితాబుల్ ఇల్మ్, బాబ్ కితాబుల్ ఇల్మ్, హదీస్ 114, అనువాదం సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా సంపుటి 1, పుట 190, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

ఉర్వతు బిన్ జుబైర్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్ల పవిత్ర సతీమణి హ్రజత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఆ సమయంలో హ్రజత్ అబూబకర్ రజి సనఅ ప్రాంతంలో ఉన్నారు. సనఅ అనే ప్రాంతం కూడ మదీనా నుండి రెండు మైళ్ళ దూరంలో ఉంటుంది. ఇస్మాయిల్ ఆ ప్రాంతాన్ని ఒక గ్రామముగా పేర్కొన్నారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో హ్రజత్ అబూబకర్ రజి మదీనాకు సమీప గ్రామంలో ఉన్నారు. కాని అక్కడే ఉన్నటు వంటి హ్రజత్ ఉమర్ రజి మాత్రం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణవార్త వినగానే నిలబడి “ అల్లాహ్ ప్రమాణం! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు” అని అన్నారు. హ్రజత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: దేవుని ప్రమాణం! హ్రజత్ ఉమర్ రజి ఆలోచనల ప్రకారమే హుజూర్ (స) మృతి చెందలేదు అనే ఆలోచనయే నా మనస్సులో కూడ కల్గింది. మరల వారు రజి ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా తప్పకుండా హుజూర్ (స)ను సజీవుడిగా లేపును. ఆపై కొందరి చేతులను,కాళ్ళను నరికివేయును. అంతలోనే హ్రజత్ అబూబకర్ రజి అక్కడికి చేరుకున్నారు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారనే విషయాన్ని హ్రజత్ ఉమర్ రజి నమ్మడానికి సిద్ధముగా లేరు. పైగా మరల ప్రాణాలతో లేపబడుతారు అని భావించేవారు. ఆ తరుణంలోనే హ్రజత్ అబూబకర్ రజి వచ్చారు. వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై ఉన్నటు వంటి వస్త్రాన్ని ప్రక్కకు జరిపారు. ఆపై హుజూర్ (స)కు ముద్దు పెట్టారు. ఆపై ఇలా అన్నారు: నా తల్లిదండ్రులు మీకు అంకితమై పోవుదురు గాకా!. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవ స్థితిలో, మరణ స్థితిలో పవిత్రులు, పావనులు. నా ప్రాణాలు ఆధీనంలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ తాలా మీకు ఎన్నడు రెండు మరణాలను ప్రసాధించడు. ఈ పదాలు పలికిన తరువాత హ్రజత్ అబూబకర్ రజి బయటికి వచ్చారు. అనగా అనుచరుల వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ ప్రమాణం చేయువాడా! మౌనంగా ఉండుము. అనగా హ్రజత్ ఉమర్ రజిను ఉద్దేశిస్తూ అన్నారు. ప్రమాణం చేయువాడా మౌనంగా ఉండుము. హ్రజత్ అబూబకర్ రజి మాట్లాడడం ప్రారంభించ గానే హ్రజత్ ఉమర్ రజి మౌనంగా కూర్చుండిపోయారు. హ్రజత్ అబూబకర్ రజి ముందుగా అల్లాహ్ తాలాను ప్రశంసించారు, కీర్తించారు. ఆపై ఇలా అన్నారు: అలా మన్ కాన యఅబుదు ముహమ్మదన్ సల్లల్లాహు అలైహి వసల్లమ ఫ ఇన్న ముహమ్మదన్ సల్లల్లాహు అలైహి వసల్లమ ఖద్ మాత. వ మన్ కాన యఅబుదుల్లాహ్ ఫ ఇన్నల్లాహ్ హయ్యు లా యమూతు. అనగా జాగ్రతగా వినండి!. ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూజించేవారో వారు తెలుసుకోవలసిన దేమనగా నిశ్చయముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. కాని ఎవరైతే అల్లాహ్‌ను పూజించేవారో వారు తెలుసుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ అజేయుడు. అతనికి మరణం అంటూ ఉండదు. ఆ తరువాత హ్రజత్ అబూబకర్ రజి ఇన్నక మయ్యితున్ వ ఇన్నహుం మయ్యతూన (అజ్జుముర్: 31) అనే సూక్తిని పఠించారు. అనగా మీరు కూడ మరణించెదరు, వారు కూడ మరణించెదరు. ఆ తరువాత హ్రజత్ అబూబకర్ రజి మరల ఈ సూక్తిని పఠించారు.

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ اَفَا۟ئِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ ؕ
وَمَنْ يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ؕ وَسَيَجْزِى اللّٰهُ الشّٰكِرِيْنَ

అనగా ముహమ్మద్ కేవలము ఒక ప్రవక్త. ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించిరి. అతడు మరణించినను లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా? వెనుకకు మరలిన వాడు అల్లాహ్‌కు ఎట్టి నష్టమును కలిగించలేడు. కృతజ్ఞతా బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతిఫలము ప్రసాదించును. (ఆలే ఇమ్రాన్: 145). సులెమాన్ ఇట్లనిరి. దీనిని విని ప్రజలు ఎంతగా ఏడ్చినారనగా వారికి ఎక్కిళ్లు పడ్డవి. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి, బాబ్ ఖౌలున్నబి, లౌకున్‌త ముత్తఖిజన్ ఖలీలన్ హదీస్ 3667, 3668) (ఫ్రాంగ్ సీరత్ పుట 157, జవార్ అకాడమి పబ్లికేషన్స్ ఉర్దూ బాజార్ కరాచి, 2003).

హ్రజత్ ఇబ్నె అబ్బాస్ రజి ఇట్లనిరి. హ్రజత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివే అంతవరకు, ఇలాంటి ఒక సూక్తిని అల్లాహ్ తాలా అవతరింపజేసినట్లు ప్రజలకు తెలియనే తెలియలేదు అనిపించినది. ఒక రకంగా ప్రజలందరు వారిరజి తోనే ఈ సూక్తిని నేర్చుకున్నారు అని అనిపించసాగింది. ఆ తరువాత నేను ఎవరి

నోట విన్నా అతడు ఇదే సూక్తిని చదువుతుండెను. జుహ్రీ ఇట్లనేవారు. సయీద్ బిన్ ముసయ్యిబ్ రజి నాకిట్లు చెప్పెను. హజ్రత్ ఉమర్ రజి ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదువుచుండగా నేను వినందున నాకు ఎంతగానో ఆందోళన, భయము కలిగినది. ఫలితముగా నా కాళ్లు నన్ను మోయలేక పోయాయి. తద్వారా నేను నేలపై కుప్పకూలిపోయాను. హజ్రత్ అబూబకర్ రజిఈ సూక్తిని చదువుచుండగా నేను విన్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారనే విషయాన్ని నేను నమ్మినాను. (సహీ బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ మర్జున్నబియ్యి, వ వఫాతుహు హదీస్ 4454).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. వారు అరబ్బీ పదాలను కూడ హదీసులో వ్రాశారు. నేనిక్కడ అనువాదము మాత్రమే వినిపిస్తున్నాను. ముద్రించబడినప్పుడు అందులో చేర్చబడును. వారిట్లు తెలిపారు. మన్నిక గల గ్రంథముగా పేరుగాంచిన బుఖారిలలో ఆ అరబి పంక్తులు ఇలా గలవు.

عَنْ عَبْدِاللهِ بْنِ عَبَّاسٍ اَنَّ اَبَابَكْرٍ خَرَجَ وَعُمَرُ يُكَلِّمُ النَّاسَ فَقَالَ اِجْلِسْ يَاعُمَرُ فَاَبٰى عُمَرُ اَنْ يَجْلِسَ فَاَقْبَلَ النَّاسُ اِلَيْهِ وَتَرَكُوا عُمَرَ فَقَالَ اَبُو بَكْرٍ اَمَّا بَعْدُ مَنْ مِنْكُمْ يَعْبُدُ مُحَمَّدًا فَاِنَّ مُحَمَّدًا قَدْ مَاتَ وَمَنْ كَانَ مِنْكُمْ يَعْبُدُ اللهَ فَاِنَّ اللهَ حَيٌّ لَا يَمُوْتُ ـ قَالَ اللهُ وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ـ اِلَى الشَّاكِرِينَ ـ وَقَالَ وَاللهِ كَاَنَّ النَّاسَ لَمْ يَعْلَمُوْا اَنَّ اللهَ اَنْزَلَ هٰذِهِ الآيَةَ حَتّٰى تَلَاهَا اَبُو بَكْرٍ فَتَلَقَّاهَا مِنْهُ النَّاسُ كُلُّهُمْ فَمَا اَسْمَعُ بَشَرًا مِنَ النَّاسِ اِلَّا يَتْلُوهَا اَنَّ عُمَرًا قَالَ وَاللهِ مَا هُوَ اِلَّا اَنْ سَمِعْتُ اَبَابَكْرٍ تَلَاهَا فَعَقِرْتُ حَتّٰى مَا يُقِلُّنِي رِجْلَايَ وَحَتّٰى اَهْوَيْتُ اِلَى الْاَرْضِ حَتّٰى سَمِعْتُهُ تَلَاهَا اَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَدْ مَاتَ ـ

అనగా: ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించారు. (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన రోజు) అబూబకర్ రజి చేరుకున్నారు. ఉమర్ రజి ప్రజలతో మాట్లాడుతున్నారు. (అనగా మహా ప్రవక్త సల్లం మృతి చెందలేదు. వారు బ్రతికే వున్నారు అని అంటున్నారు.) కావున ఓ ఉమర్ రజికూర్చో అని అబూబకర్ రజి ఆదేశించిరి. కాని ఉమర్ రజి కూర్చొనుటకు నిరాకరించారు. కనుక ప్రజలు అబూబకర్ రజి వైపు దృష్టిసారించి, ఉమర్ రజిను వదిలి పెట్టారు. అప్పుడు అబూబకర్ రజి అల్లాహ్ తఆలాను కీర్తించిన తర్వాత ఇట్లన్నారు. గుర్తుంచుకోండి. మీలో ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరాధించేవారో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని తెలుసుకోండి. మీలో ఎవరైతే అల్లాహ్ తఆలాను ఆరాధించేవారో అల్లాహ్ తఆలా సజీవంగానే వున్నాడు, అతడు ఎన్నటికి మృతి చెందడని తెలుసుకోండి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతికి నిదర్శనమేమనగా అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ముహమ్మద్ కేవలము ఒక ప్రవక్త. ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే గతించారు, అనగా మరణించారు. అష్షాకిరీన్ వరకు హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివారు. వారింకా ఇట్లు వ్రాసిరి. కథకుడు ఇంకా ఇట్లు తెలిపెను. ఈ సూక్తిని కూడ అల్లాహ్ తఆలా అవతరింపజేసనట్లు ప్రజలకు తెలియనే తెలియదని అనిపించినది. అబూబకర్ రజి చదవడంతో వారికి గుర్తుకు వచ్చింది. కావున ఈ సూక్తిని అనుచరులందరు అబూబకర్ రజితో నేర్చుకున్నారు. అనుచరులు, సాధారణ ప్రజలలో ప్రతి ఒక్కరు ఈ సూక్తిని చదువుతూ ఉండిపోయారు. ఉమర్ రజి ఇట్లన్నారు. అల్లాహ్ ప్రమాణముగా! అబూబకర్ రజి ఈ సూక్తిని చదివినప్పుడు వారితోనే నేను విన్నాను. దానిని వినగానే నేను స్పృ హ కోల్పోయాను, నా కాళ్ళు నన్ను యోయలేకపోయాయి. తద్వారా నేను నేలపై కుప్పకూలి పోయాను. ఈ సూక్తిని చదువుతుండగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని నేను అర్థం చేసుకున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఇచట ఖస్తలానీ షరహ్ బుఖారి పంక్తి ఇట్లు గలదు. **వ ఉమరుబ్నుల్ ఖత్తాబి యుకల్లిమున్నాస యఖూలు లహుమ్ మా మాత రసూలుల్లాహి. వలా యమూతు హత్తా యఖ్తులల్ మునాఫిఖీన**. అనగా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రజలతో మాట్లాడుతు ఇట్లన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు. దాంభికులను హతమార్చనంత వరకు వారు మృతి చెందరు. ఇంకా వారిట్లన్నారు. మిలల్ వ నహ్ల్ షహ్రిస్తానీలో ఈ సంఘటన గురించి ఒక పంక్తి ఇట్లు గలదు. దాని అనువాదము ఇట్లున్నది.

قَالَ عُمَرُ بْنُ الْخَطَّابِ مَنْ قَالَ اَنَّ مُحَمَّدًا مَاتَ فَقَتَلْتُهُ بِسَيْفِي هٰذَا ـ وَاِنَّمَا رُفِعَ اِلَى السَّمَآءِ كَمَا رُفِعَ عِيْسَى ابْنُ مَرْيَمَ عَلَيْهِ السَّلَامُ وَقَالَ اَبُوبَكْرِ بْنُ قُحَافَةَ مَنْ كَانَ يَعْبُدُ مُحَمَّدًا فَاِنَّ مُحَمَّدًا قَدْ مَاتَ وَمَنْ كَانَ يَعْبُدُ اِلٰهَ مُحَمَّدٍ فَاِنَّهُ حَيٌّ لَا يَمُوْتُ وَقَرَءَ هٰذِهِ الْاٰيَةَ وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ اَفَائِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ (آل عمران: 145) فَرَجَعَ الْقَوْمُ اِلٰى قَوْلِهٖ ـ

దాని అనువాదం ఇలా గలదు: ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇట్లన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని ఎవరైనా అన్నచో నేను అతని తలను నా ఖడ్గముతో నరికి వేస్తాను. మరియమ్మ కుమారుడైనా ఏసు ఆకాశానికి లేపబడినట్లే హుజూర్ (స) కూడ ఆకాశానికి లేపబడ్డారు. అబూబకర్ రజి ఇట్లన్నారు. మీలో ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరాధించే వారో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. మీలో ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుణ్ణి ఆరాధించేవారో ఆ దేవుడు సజీవంగానే వున్నాడు, అతడు ఎన్నటికి మృతి చెందడు. శాశ్వతంగా జీవించే గుణము దేవునికి మాత్రమే గలదు. మిగతా మానవులు, జీవరాశులన్ని వాటి గురించి శాశ్వత అనే భావము రాకముందే మరణించును. అనగా ఎల్లప్పుడు ఉ ంటారనే ఆలోచన కలుగకముందే మరణిస్తారు. అనంతరం అబూబకర్ రజి ఈ సూక్తిని చదివారు. దాని అనువాదమిట్లు గలదు. ముహమ్మద్ కేవలము ఒక ప్రవక్త. ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించారు. అతడు మరణించినను లేక హత్య చేయబడినను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా? ఈ సూక్తిని విన్నప్పుడు ప్రజలు తమ ఆలోచనలను మార్చుకున్నారు. ఇప్పుడు గ్రహించండి. ప్రవక్తలందరు మరణించారని అబూబకర్ రజి పవిత్ర ఖుర్ఆన్ నుండి ఈ నిదర్శనము ఇవ్వలేదా! ఈ నిదర్శనము సరియైనది, గట్టిది కానిచో మీరు తెల్పుచున్నట్లుగా ఆ సమయంలో అక్కడ ఒక లక్ష కంటే ఎక్కువ మంది అనుచరులున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విమర్శకునికి సమాధానమిస్తున్నారు. ఒక లక్ష కంటే ఎక్కువ మంది అనుచరులు భ్రమ, ఊహతో కూడిన విషయమును ఎలా విశ్వసించారు. వారిట్లు ఎందుకు వాదించలేదు. ఓ మహాశయా! మీరిచ్చిన ఈ నిదర్శనము సంపూర్ణమైనది, సరియైనది కాదు గదా!. رَافِعُكَ اِلَيَّ (రాఫివుక ఇలయ్య) అను సూక్తి ద్వారా హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఈ మట్టి శరీరముతో సహా ఆకాశానికి వెళ్ళినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించిన విషయము మీకు తెలియదా?. بَلْ رَّفَعَهُ اللهُ اِلَيْهِ (బల్ రఫవుల్లాహు ఇలైహి)ని కూడ మీరు వినలేదా? అలాంటప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశానికి వెళ్లుట ఎందుకు అసంభవమవుతుంది? అని ప్రశ్నించేవారు కదా!. వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ భావము తెలిసిన అనుచరులు సూక్తిని విని, ఖలత్ పదము వివరణ వాక్యము اَفَاْئِنْ مَّاتَ اَوْ قُتِلَ లో పొంది తక్షణమే తమ ఆలోచనను విదిలివేశారు. నిస్సందేహంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందడంతో అనుచరులు తీవ్ర ఆందోళన, బాధకు గురై దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇట్లనిరి. ఈ సూక్తిని విన్న తర్వాత నా పరిస్థితి ఎటులైనదనగా నా శరీరమును నా కాళ్ళు మోయలేక పోయాయి. కావున నేను నేలపై పడిపోతుంటిని. సుబ్హానల్లాహ్. ఎంతటి ధర్మమూర్తులు, పవిత్ర ఖుర్ఆన్ భావము తెలిసినవారు. ఈ సూక్తిని విని గత ప్రవక్తలందరు మృతి చెందారని అర్థము చేసుకొని ఏడ్వడం మొదలు పెట్టారు, దుఃఖ సాగరములో మునిగి పోయారు. ఇంతకు మించి మరేమి చేయలేదు. (తోహ్ఫా ఘజ్నివియా, రుహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 579-583).

మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపారు. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని ఎవరైనా తన నోటితో పలికినచో నేను నా ఈ ఖడ్గముతోనే అతని తలను నరికి వేస్తానని హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రకటించు విషయముతో హజ్రత్ ఉమర్ రజి తనకు కలిగిన ఏదో ఆలోచన వలన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము గురించి చాలా పొరపాటు పడ్డారని తెలుస్తుంది. అందుకే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే వాక్యము వలన అవిశ్వాసము, మార్గభ్రష్టము అనివార్యమగునని భావించారు. హజ్రత్ అబూబకర్ రజికు అల్లాహ్

తఆలా వేలాది పుణ్యములు ప్రసాదించుగాక! వారు వెంటనే ఈ పీడనమును తొలగించి, గట్టి నిదర్శనము ప్రవేశపెట్టి గత ప్రవక్తలందరు మరణించారని నిరూపించారు. వాస్తవానికి ఈ నిదర్శనము మరియు అనుచరుల ఏకాభిప్రాయముతో దుర్మార్గ కాలములో వచ్చే అనేక అసత్యులను హత్య చేశారు. అవును మృతి చెందారు. ఎలాగైతే వారు ముసైలమా కజ్జాబ్, అస్వద్ అన్సీ మొదలగు వారిని హతమార్చిరో అలాగే ఈ నిదర్శనములు మరియు అనుచరుల ఏకాభిప్రాయముతో దుర్మార్గ కాలములో వచ్చే అనేక అసత్యులను హతమార్చిరి. అనగా ఏ విధముగానైతే ఒక అసత్యుడిని అంతమొందించారో, అదే విధముగా అతని అభిప్రాయమును కూడ అంతమొందించారు. అనగా నలుగురు అసత్యులు కాక ఐదుగురు అసత్యులు హతమైయ్యారు. మరల వారిట్లనిరి. ఓ అల్లాహ్! వారి ఆత్మపై కోట్లాది కరుణలను కురిపించుము. ఆమీన్ .ఒక వేల ఇచట ఖలత్ అను పదమునకు కొందరు సజీవంగా ఆకాశముపై అసీనులైనారని అర్థము చేసుకున్నచో హజ్రత్ ఉమర్ రజి వాధన నిజమే అవుతుంది. అలాంటప్పుడు ఈ సూక్తి వారికి నష్టము కలిగించక వారికి సహకరింస్తుంది. కాని ఈ సూక్తి తదుపరి వాక్యము అనగా اَفَاۡئِنۡ مَّاتَ اَوۡ قُتِلَ (ఆలే ఇమ్రాన్: 145) దృష్ట్యా ప్రవక్తలందరు గతించిపోయారని అధి కూడ మృతి చెంది గడిచిపోయారు అనే అర్థాన్ని తీసుకోవాలని హజ్రత్ అబూకర్ రజి గ్రహించారు. అలా గాకుండా సజీవంగానే గడిచి పోయారు అని భావించినచో అది మోసము, కుట్ర అనబడుతుంది. ఎందుకనగా ఇది దైవ అభీష్టమునకు పూర్తి విరుద్ధము, పెద్ద మోసము. అంతిమ నిర్ణయ దినమునకు భయపడని వారే ఇటువంటి కుట్రకు పాల్పడుతారు. దేవుని అభీష్టమునకు విరుద్ధంగా అనువవాదం చేయువారు నిస్సందేహంగా శాశ్వత శాపమునకు గురి అవుతారు. కాని హజ్రత్ ఉమర్ రజి యల్లాహు అన్హు నకు అప్పటి వరకు ఈ సూక్తి గురించి తెలియదు. ఇంకా మరికొందరు అనుచరులు కూడ ఇదే పొరపాటుకు గురైనారు. మానవ సహజత్వమునకు చెందిన తప్పు ఇది, మతిమరుపుకు గురైనారు. కొందరు ప్రవక్తలు నేటికి బ్రతికే వున్నారు, మరల వారు ప్రపంచములో అవతరిస్తారు, అలాంటప్పుడు వారి వలె హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకు మరల అవతరించరు అనే సందేహం వారి మనసులో వుండెను. కాని హజ్రత్ అబూబకర్ రజి పూర్తి సూక్తిని వినిపించి اَفَاۡئِنۡ مَّاتَ اَوۡ قُتِلَ వినిపించి ఖలత్ అర్థము రెండు రకాలు మాత్రమే అనగా రెండు రకాల మృత్యువు ఒకటి సహజ మరణము పొందుట లేదా హత్యకు గురగుట అని వారి మనసులలో గట్టిగా నాటినారు. అప్పుడు భిన్నాభిప్రాయము గలవారు తమ తప్పును అంగీకరించారు. గత ప్రవక్తలందరు మృతి చెందారినే వాక్యముపై అనుచరులందరు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇలా اَفَاۡئِنۡ مَّاتَ اَوۡ قُتِلَ వాక్యపు పెద్ద ప్రభావము పడినందున అందరు తమ భిన్నమైన అభిప్రాయాలను వదిలారు. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్. (తోహ్ఫా ఘజ్నివియా, రుహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 581-582 అనుబంధం)

పైన తెలిపిన పంక్తిని వారు (అ) తుహ్ఫ ఘజ్నవియహ్‌లో పేర్కొన్నారు.

మరో చోట వారిట్లు తెలిపారు: "హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మృతిచెందిన రోజున అనుచరులందరు గత ప్రవక్తలందరు కూడ మృతి చెందారని ఏకాభిప్రాయంతో సాక్ష్యమిచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదని ప్రకటిస్తు హజ్రత్ ఉమర్ రజి ఖడ్గము పట్టుకొని నిలబడ్డారు. కాని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి నిలబడి " **వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహిర్రుసులు**' అని ప్రసంగించారు. ఆ ప్రసంగం వినగానే అప్పుడు అక్కడ ఒక రకమైన ప్రళయ దినమును తలపించు పరిస్థితి ఏర్పడింది. అనగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినారు. అనుచరులందరు అక్కడే సమావేశమయ్యారు. అప్పటికి ఉసామా రజి సైన్యము కూడ బయలు దేరలేదు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రకటిస్తున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి గట్టిగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినారని అంటారు. దీనిని وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوۡلٌ తో నిరూపిస్తారు. ఒకవేళ ఈసా అలైహిస్సలాం జీవించి వున్నారనే ఆలోచన అనుచరుల మదిలో ఏ కోశాన ఉన్నా కూడ వారు తప్పకుండా ఎదురు మాట్లాడేవారు. కాని అలా చేయకుండా అందరు మౌనముగానే ఉండిపోయారు. ఈ సూక్తి అప్పుడే అవతరించినట్లుగా ప్రతీ వీధిలో ఈ సూక్తినే చదివేవారు. అల్లాహ్ శరణము! అబూబకర్ రజితో భయపడి ఖండించక మౌనము పాటించుటకు అనుచరులు దాంభికులు కారు.అసలు విషయమే మనగా, హజ్రత్ అబూబకర్ రజి చెప్పినదే నిజం. అందుకే అందరు తలలు వంచుకున్నారు. ఇది అనుచరుల ఏకగ్రీవము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల వస్తారని హజ్రత్ ఉమర్ రజి కూడ అంటున్నారు. ఒక వేళ ఈ నిదర్శనము సంపూర్ణము కానిచో (ఎలాంటి మినహాయింపు లేనప్పుడే సంపూర్ణం అనబడుతుంది. ఎందుకనగా హజ్రత్ ఈసా సజీవంగా ఆకాశానికి వెళ్లి వుండి మరల అవతరించవలసి వున్నచో ఇది నిదర్శనము కాక అవహేళన అయ్యేది) అలాంటప్పుడు హజ్రత్ ఉమర్ రజి స్వయంగా ఖండించేవారు."

(మల్ఫూజాత్, సంపుటి 1, పుట 440-441)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సంఘటనను పదే పదే వివిధ చోట్ల ప్రస్తావించారు. నేను కూడ ఆయా సంఘటనలను ప్రస్తావించుతున్నాను .ఎందుకనగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం సజీవంగా ఆకాశముపై కూర్చున్నారని భావించే వారందరి మెదడు నుండి ఈ ఆలోచన తొలగిపోవలెను. ఏ మానవుడు సజీవంగా ఆకాశముపైకి వెళ్లలేదు, వెళ్లలేడు. కావున ఈసా అలైహిస్సలాం కూడ మరణించారు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్‌రజి ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలములో ఒకసారి నేను వారి వెంట వెళ్ళుచున్నాను. తమకు ఏదో పని వుండి వెళ్ళుచున్నారు. వారి చేతిలో కొరడా ఉన్నది. ఆ సమయంలోననే నేను కాకుండా మరెవరు కూడ వారికి తోడుగా లేరు. వారు రజి తమలో తాము మాట్లాడుకుంటూ తమ కాళ్ళ వెనుకాల కొరడాతో కొట్టుకోసాగారు. ఒక్కసారిగా నా వైపు తిరిగి ఇట్లన్నారు. ఓ ఇబ్నె అబ్బాస్ రజి! " ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన రోజు నేను ఆ మాట అనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు, ఇలా అన్న వారిని ఖడ్గముతో చంపేస్తానని ఎందుకు అన్నానో నీకు తెలుసా? అని అడిగారు. అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్ నాకు తెలియదు, మీకే తెలిసి వుండాలని నేను సమాధానమిచ్చాను. అనగా ఎందుకు అన్నారో మీకే తెలిసి వుండాలని హజ్రత్ ఉమర్ రజితో అన్నారు. హజ్రత్ ఉమర్ రజి ఇట్లన్నారు. అల్లాహ్ ప్రమాణము! దానికి కారణము ఏమనగా, నేను ఈ సూక్తిని చదివే వాడిని.

وَكَذٰلِكَ جَعَلۡنٰكُمۡ اُمَّةً وَّسَطًا لِّتَكُوۡنُوۡا شُهَدَآءَ عَلَى النَّاسِ وَيَكُوۡنَ الرَّسُوۡلُ عَلَيۡكُمۡ شَهِيۡدًا

అనగా ఈ విధముగా మేము మిమ్ములను ఒక సమోన్నత జాతిగా చేసితిమి. మీరు మానవులకు సంరక్షకులుగా వుండాలని, ఈ ప్రవక్త మీకు సంరక్షకుడుగా వుండాలని మేము ఏర్పాటు చేసితిమి. (అల్ బఖ్రహ్: 144) అల్లాహ్ ప్రమాణము! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజములో సజీవముగా ఉంటూ వారి కర్మలకు సాక్షులుగా ఉంటారని నేను భావించేవాడిని. ఈ కారణము వలన ఆ రోజు నేను అలా మాట్లాడినాను. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 901, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ గురించి బుఖారిలో వచ్చిన ప్రస్తావనను ఇంతకు ముందు ప్రస్తావించాను. ఇప్పుడు కూడ ప్రస్తావిస్తాను. అన్సార్‌లు బనీ సాయిదహ్ గృహములో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి వద్ద గుమికూడారు. ఆపై ఒక్క అమీర్ అన్సార్‌లలో నుండి మరొక అమీర్ ముహాజిర్‌లలో నుండి ఎన్నుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే హజ్రత్ అబూబకర్




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

రజి , హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, హ్రజత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిలు వారి వద్దకు చేరుకున్నారు. హ్రజత్ ఉమర్ రజి మాట్లాడబోతుండగా హ్రజత్ అబూబకర్ రజి వారిని వారించారు. హ్రజత్ ఉమర్ రజి ఇట్లన్నారు: అల్లాహ్ ప్రమాణము! నేనప్పుడు ఎందుకు మాట్లాడదలచితిననగా నాకు చాలా ఇష్టమైన ఉ పన్యాసమును నేను సిద్ధము చేసుకున్నాను. హ్రజత్ అబూబకర్ రజి అంత దూరము ఆలోచించరని, అలాంటి ఉపన్యాసము చేయలేరని నేను భయపడ్డాను. కాని అనంతరం హ్రజత్ అబూబకర్ రజి ఎంత గొప్పగా ప్రసంగించారనగా, సాహిత్యముతో అందరి ఉపన్యాములను మించిన రీతిలో ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసములో ఇలా తెలిపారు: మేము పాలకులము, మీరు మంత్రులు అని అన్సార్‌లకు చెప్పారు. హబ్బాబ్ బిన్ మున్జిర్ రజి ఈ అభిప్రాయాన్ని విని, కానేకాదు. అల్లాహ్ ప్రమాణము! మేము అలా జరగనివ్వము. ఒక పాలకుడు మాలో నుండి ఒక పాలకుడు మీలో నుండి ఎన్నుకోవలెను అని అన్నారు. అందుకు హ్రజత్ అబూబకర్ రజి వారితో వంశ పారపర్యముగా చూసినచో ఖురైషీలు అరబ్బులందరిలో ఉత్తములు. సాంప్రదాయము ప్రకారము కూడ వారు ప్రాచీన అరబ్బులు. అందుకే అందరు ఉ మర్ రజి లేదా అబూ ఉబైదహ్ రజి బైఅత్ చేయండి అని అన్నారు. కాని హ్రజత్ ఉమర్ రజి మాత్రం హ్రజత్ అబూబకర్ రజితో " అలా కాదు, మేము మీ బైఅత్ చేస్తాము. ఎందుకనగా మీరే మా నాయకులు, మాలో ఉత్తములు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందరికంటే ఎక్కువ ప్రియులు " అని వివరించి, ఆ తర్వాత హ్రజత్ ఉమర్ రజి హ్రజత్ అబూబకర్ రజి హస్తము పట్టుకొని వారి బైఅత్ చేశారు. తదనంతరం ప్రజలు కూడ వారిరజి బైఅత్ చేశారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్సహాబున్నబి , బాబ్ ఖౌలున్నబి లై కుంత ముత్తఖిజ ఖలీలన్, హదీస్ 3668).

హ్రజత్ ఉమర్ రజి హ్రజత్ అబూబకర్ రజి చేతిని పట్టుకొని ఇలా అన్నారు: మీరు మా బైఅత్‌ను స్వీకరించండి. హ్రజత్ ఉమర్ రజి హ్రజత్ అబూబకర్ రజి బైఅత్ చేసిన తర్వాత వారిని రజి ఉద్దేశిస్తూ "ఓ అబూబకర్! రజి మీరు నమాజ్ చదివించాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అందుకే మీరే అల్లాహ్ ఉత్తరాధికారి. మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అత్యంత ప్రియులైనందు వల్లనే మేము మీ బైఅత్ చేస్తున్నాము" అని అన్నారు.

సీరత్ ఇబ్నె హష్షామ్‌లో మార్గభ్రష్టుల పీడనము గురించి ఇట్లు వ్రాయబడెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు ముస్లిముల ఆపదలు రెట్టింపైనవి. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. హ్రజత్ ఆయిషా రజి ద్వారా నాకొక కథనము అందినది. వారు రజి ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు అరబ్బులు మార్గభ్రష్టులైనారు, యూదులు, క్రైస్తవులు ఎదురు తిరిగారు, దాంభికము బహిర్గతమయ్యేను. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 903, బాబ్ తక్‌ఫీన వ తద్‌ఫీన దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హ్రజత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించి తర్వాత హ్రజత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. అరబ్బులలో ఎవరైతే తిరస్కరించదలచిరో తిరస్కరించారు. అప్పుడు హ్రజత్ అబూబకర్ రజితో హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇలా అన్నారు. మీరు ప్రజలతో ఎలా యుద్ధము చేయగలరు?. ఎందుకనగా లాఇలాహ ఇల్లల్లాహ్ పలుకనంత వరకు ప్రజలతో యుద్ధము చేయాలని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించాడని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు కదా!. అనగా లాఇలాహ ఇల్లల్లాహ్ చదివేవారితో యుద్ధము చేయకూడదని అర్థం. ఎవరైతే లాఇలాహ ఇల్లల్లాహ్‌ను ప్రకటిస్తారో వారు నా నుండి తమ ధనము, ప్రాణమును రక్షించుకొనును. అలాంటి వారి ఏదేని హక్కు గాకుండా, వారి లెక్కలు అల్లాహ్ తఆలాయే తేల్చును కదా అని అన్నారు. బదులుగా హ్రజత్ అబూబకర్ రజి వారి రజితో ఇలా అన్నారు: అల్లాహ్ ప్రమాణము! నమాజ్, జకాత్‌కు మధ్య వ్యత్యాసము చూపిన వ్యక్తితో కూడ నేను యుద్ధము చేస్తాను. ఎందుకనగా జకాత్ ధనములోని హక్కు. అల్లాహ్ ప్రమాణము! పశువులను కట్టి వేయుటకు ఉపయోగపడే త్రాడును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు జకాత్‌గా చెల్లించేవాడు ఒకవేళ నేడు నిరాకరించినచో నేను అతనితో కూడ యుద్ధము చేస్తాను. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మరల ఇలా అన్నారు: అల్లాహ్ ప్రమాణము! యుద్ధము కొరకు అల్లాహ్ తఆలా హ్రజత్ అబూబకర్ రజికు ధైర్యమును ప్రసాదించెను. కావున వారి రజి అభిప్రాయమే సరైనదని నేను భావించాను. (సహి బుఖారి, కితాబుల్ ఎహ్‌తిసామ్ బిల్ కుతుబి వ సున్నతి బాబ్ అల్ ఇఖ్తిదా బి సునన్ రసూలుల్లాహ్, హదీస్ 7284–7285).

హ్రజత్ ఉసామా బిన్ జైద్ రజి సైన్యము బయలు దేరుతుండగా హ్రజత్ ఉసామా రజికు హ్రజత్ అబూబకర్ రజి కొన్ని సూచనలిచ్చారు: హ్రజత్ ఉసామా రజి స్వారి కాగా హ్రజత్ అబూబకర్ రజి నడుస్తువచ్చారు. మీరు స్వారి కండి లేనిచో నేను కూడ దిగుతానని హ్రజత్ ఉసామా రజి వేడుకోగా, అందుకు అబూబకర్ రజి "నీవు దిగకుము, అల్లాహ్ ప్రమాణము! నేను స్వారి చేయను అని తెలిపి మరల ఇలా అన్నారు: అల్లాహ్ మార్గములో నేను కొన్ని అడుగులు వేయకుండా వుండుటకు నాకేమైనది?. ఒక వీరుడు దైవమార్గంలో వేసిన ఒక్కొక్క అడుగుకు ఏడు వందల పుణ్యములు వ్రాయబడును. ఇంకా ఏడు వందల స్థాయిలు పెంచబడును, అతని ఏడు వందల తప్పులు క్షమించబడును. సూచనలు ఇచ్చిన తర్వాత హ్రజత్ ఉ సామా రజితో హ్రజత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: నువ్వు సమంజసమని భావించినచో ఉమర్ రజి ద్వారా నాకు సహాయము చేయుము. అనగా ఉమర్ రజిను తన వద్ద ఆపుకొనుటకు అనుమతిని కోరినారు. ఎందుకనగా హ్రజత్ ఉ సామారజి సైన్యములో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉ మర్ రజిను కూడ చేర్చినారు. హ్రజత్ ఉసామా రజి వారికి ఇందుకు అనుమతినిచ్చారు. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 246, జికర్ అవ్వల్, అమర్ అబూబకర్ ఫి ఖిలాఫత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987).

హ్రజత్ అబూబకర్ రజి హయాంలో యమామ యుద్ధములో 70 మంది పవిత్ర ఖుర్‌ఆన్ హుఫ్ఫాజ్ (కంఠస్తులు) అమరులైనారు. దీని గురించి హ్రజత్ జైద్ బిన్ సాబిత్ అన్సారి రజి ఇట్లు ఉల్లేఖించారు. యమామ యుద్ధంలో ప్రజలు అమరులైన రోజు హ్రజత్ అబూబకర్ రజి నన్ను పిలిపించారు. ఆసమయంలో వారి రజి వద్ద హ్రజత్ ఉమర్ రజి కూడ ఉన్నారు. హ్రజత్ అబూబకర్ ఇలా అన్నారు: నా వద్దకు ఉమర్ వచ్చి " యమామ యుద్ధములో చాలా మంది అమరులైనారు. ఇంకా అనేక యుద్ధములలో ఖారీలు అమరులైతారని, తద్వారా పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఒక్క చోట సమాకూర్చితే తప్ప పవిత్ర ఖుర్‌ఆన్‌లోని చాలా భాగము వృథా కావచ్చునని నాకు అనుమానము గలదు. కావున మీరు పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఒక చోట సమకూర్చండి " అని సలహా ఇచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేయని పనిని నేను ఎలా చేయగలనని నేను ఉమర్ రజితో చెప్పాను అని అన్నారు. అందుకు ఉమర్ రజి అల్లాహ్ ప్రమాణము! మీరు చేస్తున్న ఈ పని చాలా మంచిది అని పదే పదే చెప్పారు. తుదకు అల్లాహ్ తఆలా నాకు ఈ విషయములో స్పష్టత కలిగించెను. ఉ మర్ రజి సమంజసముగా భావించిన దానిని ఇప్పుడు సబబే అని నేను కూడ భావిస్తున్నానని హ్రజత్ అబూబకర్ రజి తెలిపారు. హ్రజత్ జైద్ బిన్ సాబిత్ రజి మరల ఇలా అన్నారు: అప్పుడు హ్రజత్ ఉమర్ రజి వారి వద్ద కూర్చొని ఉన్నారు. కాని ఏమి మాట్లాడకుండా మౌనముగా కూర్చొని ఉన్నారు. అనంతరం హ్రజత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: నువ్వు యువకుడివి, తెలివిగల వాడివి. మాకు నీ గురించి ఎలాంటి అపోహ లేదు. నువ్వు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో దివ్య వాణి వ్రాసేవాడివి. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్‌ను అన్వేషించి, దానిని

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైున మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఒక చోట సమకూర్చుము అని అన్నారు. అందుకు హ్రజత్ జైద్ బిన్ సాబిత్ రజి ఇలా అన్నారు: అల్లాహ్ ప్రమాణము! ఒక పర్వతమును దాని చోటు నుండి మరో చోటుకు మార్చమని నాకు చెప్పినచో అంత భారముగా అనిపించేది కాదు కాని ఈ పని చాలా భారమైనది. అనగా వారు ఆదేశించిన విషయం అంతకన్న భారమైనది. అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను సమకూర్చడం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేయని పనిని మీరిద్దరు ఎలా చేస్తున్నారని నేను అడిగినాను. హ్రజత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: అల్లాహ్ ప్రమాణము! ఇది మంచి పని. నేను వారితో పదే పదే ఇదే విషయము చెప్పగా తుదకు అల్లాహ్ తఆలా హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజికు స్పష్టత కలిగించినట్లే నా మనసుకు కూడ ఆ విషయంలో స్పష్టత కలిగించెను. నేను ముందుకు వచ్చి పవిత్ర ఖుర్ఆన్‌ను సమకూర్చు పనిని మొదలు పెట్టాను. దానిని చర్మపు కాగితములు, భుజాల ఎముకలు, ఖర్జూరపు కొమ్మలు, ప్రజల హృదయముల నుండి సమకూర్చి నాను. వాస్తవానికి అత్తౌబహ్ అధ్యాయములోని రెండు సూక్తులను నేను హ్రజత్ హజీమా అన్సారి రజి వద్ద గాకుండా మరెవరి వద్ద నుండి సేకరించలేదు. ఆ సూక్తులు ఇలా గలవు:

لَقَدْجَآءَكُمْ رَسُوْلٌ مِّنْ اَنْفُسِكُمْ عَزِيْزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيْصٌ عَلَيْكُمْ بِالْمُؤْمِنِيْنَ رَءُوْفٌ رَّحِيْمٌ

అనగా (ఓ విశ్వాసులారా!) మీ వద్దకు మీ జాతిలోనే ఒకడు ప్రవక్తగా వచ్చినాడు. మీరు ఆపదల పాలగుట అతడు సహించలేడు. అతడు మీ మంచిని గోరువాడు. విశ్వాసులతో ప్రేమగా వుండువాడు. అనుగ్రహించువాడు. కారుణ్యమూర్తి. (తౌబహ్: 128).హదీసులో రెండు సూక్తుల ప్రస్తావన గలదు. ఇక్కడ ఒక్క సూక్తి ప్రస్తావించబడెను. బహుశ తదుపరి సూక్తి కూడ వుండవచ్చును.

ఇంకా హదీసులలో ఇట్లు గలదు. ఏ కాగితములలో పవిత్ర ఖుర్ఆన్ సమకూర్చబడెనో అవి హ్రజత్ అబూబకర్ రజి వద్ద వుండెను. తర్వాత అల్లాహ్ తఆలా వారికి మృత్యువు నొసంగెను. అనంతరం అవి హ్రజత్ ఉమర్ రజి వద్ద వుండెను. తర్వాత అల్లాహ్ తఆలా వారికి మృత్యువు నొసంగెను. అనంతరం అవి హ్రజత్ హఫ్స బిన్తె ఉమర్ రజి వద్ద వుండెను. ఇంతకు ముందు ప్రస్తావనలో తెల్పినట్లుగా అనంతరం వారి నుండి హ్రజత్ ఉస్మాన్ రజి తీసుకున్నారు. (సహి బుఖారి, కితాబుల్‌తఫ్సీర్, బాబ్ ఖౌలుహు, లఖద్ జాఅ కుం రసూలు మిన్ అన్ఫు సికుమ్, హదీస్ 4679). ఈ ప్రస్తావన ఇంకా కొనసాగును. ఇన్‌షాఅల్లాహు తఆలా.

---ఖుత్బా సానియా----

(1వ పేజి తరువాత చదువుము)

ఒకవేళ పరిశీలన దృష్టితో చూసినచో వారి(అ) దైవవాణులలో అధిక భాగం అరబి లేదా ఉర్దూ భాషలోనే గలదు. ఇతర భాషలలో అవతరించిన దైవవాణుల స్థానమేమిటనగా, అవి లేనిచో ప్రచారంలో ఆటంకం ఏర్పడదు. అవి కేవలం గత దైవవాణులకు చిహ్నములుగా, బలపర్చునట్లుగానే నిలుస్తాయి.

క్రైస్తవులు ప్రత్యేకించి వైరీ అనే వ్యక్తి ఈ సూక్తిని ఆధారము చేసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆరోపణలు చేస్తుంటాడు. ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం అరబ్ ప్రాంతానికే అవతరించినట్లు తెలుస్తుందని వైరీ ఆరోపణలు చేశాడు. కాని మరల ఈ సూక్తిని ఆధారము చేసుకొనియే ఖుర్ఆన్ మజీద్‌ను విభిన్న భాషలలో అనువాదించడం సమంజసమేనని పేర్కొన్నాడు. వాస్తవానికి ఈ రెండు వాక్యానములు భిన్నమైనవి. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ ప్రాంతానికే ప్రవక్తగా అవతరించినచో మరి ఖుర్ఆన్‌ను అనువాదించవలసిన అవసరం ఎక్కడున్నది?. ఇతర జాతులకు ఈ ధర్మముతో పని లేనప్పుడు అనువాదపు అవసరం లేదు. ఒకవేళ ఈ సూక్తితో అనువాదించడం సబబే అని నిరూపితమైనచో తద్వారా హుజూర్ (స) ప్రవక్తుత్వం ఇతర జాతుల వారికి కూడ వర్తిస్తుందని అర్థం. ఈ ప్రశ్నకు సరైన సమాధానమేమనగా, ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్‌ల కొరకే అవతరించారు అనడం ఏ మాత్రం సబబు కాదు. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్‌లోని ఇతర అధ్యాయములలో హుజూర్ (స) ప్రపంచం మొత్తానికి ప్రవక్తగా అవతరించినట్లు స్పష్టముగా నిరూపిత మవుతుంది.

| హదీస్ వాఖ్యములు | “ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను” |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

**అక్టోబర్ 12, శనివారం, 2013.**
**వాఖిఫాత్ బాలికల తరగతి**
**(మిగిలిన నివేధిక)**

❀........మనకు అల్లాహ్ తాలా ఎందుకు కనిపించడం లేదు? అని ఒక బాలిక ప్రశ్నించినది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఆ ప్రశ్నకు ఈ విధముగా సమాధానమును ఇచ్చారు: అల్లాహ్ తాలా మహాదివ్యమైన తేజోరూపంను కల్గినవాడు. అతడు ఎలా కనిపించగలడు. హాc దేవుని అద్భుతాలు మాత్రం స్పష్టముగా కనిపిస్తుంటాయి. మీరు దుఆలు చేసినచో అవి ఆమోదించబడుతాయి. దుఆ ఆమోదించ బడడంలో దేవుని స్వరూపం కనిపిస్తుంది. నేను ఇప్పుడే మీకో విషయాన్ని తెలిపాను. నా వద్ద 15 నిమిషాల సమయం ఉన్నది. అందులోనే నా పని పూర్తి కావాలని కోరుకున్నాను, అల్లాహ్ తాలా నా కోరికను పూర్తి చేశాడు. ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క ఉపకారమే అనబడుతుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా సృష్టించిన ఈ సృష్టిలో మొక్కలు, పండ్లు, కురగాయాలు ఉన్నాయి. ఆస్ట్రేలీయా మంచు ఫలకాల ప్రాంతముగా చాలా ప్రసిద్ధి చెందిన దేశం. వీటి అన్నింటిని కూడ అల్లాహ్ తాలాయే సృష్టించాడు. సాధారణముగా మొక్కలు జీవించడానికి కాండానికి ఆకులు తప్పకుండా ఉండాలని, ఆ ఆకులే మొక్కల జీవితానికి కావలసిన క్లోరోఫిల్‌ను తయారు చేస్తాయని , ఈ క్రమంలో ఆకులు తమ వంతు పాత్రను పోషిస్తుంటాయని తెలియజేస్తుండగా మనం వింటాము. కాని ఈ దేశంలో చూసినచో అసలు ఆకులే లేని మొక్కలు కూడ ఉన్నాయి. ఆ మొక్క కాండమే ఆకుల పాత్రను పోషిస్తుంది. పైగా ఆ కాండముపై భాగంలో రంగు రంగులతో కూడిక పూలు కూడ పూస్తున్నాయి. దీనిని కూడ అల్లాహ్ యొక్క అద్భుతాలలో ఒక అద్భుతముగానే చెప్పుకోవచ్చును......... అల్లాహ్ తాలా సృష్టించిన ఈ సృష్టిని క్షుణ్ణముగా పరిశీలించినచో అక్కడే మనకు అల్లాహ్ తాలా కనిపిస్తాడు.

❀ మాకు వివాహం జరిగినచో, మాపై కుటుంబ, గృహ మరియు పిల్లల బాధ్యతలు పెరిగిపోతుంటాయి. అలాంటి సమయంలో మేము మా “జీవిత సమర్పిత” (వఖ్ఫే నౌ) బాధ్యతలను సరిగా ఏ విధముగా చెల్లించాలి? అని మరొక బాలిక ప్రశ్నించినది.

హుజూర్ అన్వర్ ఆ ప్రశ్నకు ఈ విధముగా సమాధానం ఇచ్చారు: అందుకు సరైన విధానం ఏమిటనగా, ముందుగా విధిగావించబడిన ఐదు పూటల నమాజ్‌లను చదవాలి, ఆపై తహజ్జుద్‌ను చదవడానికి ప్రయత్నించాలి, ఖుర్ఆన్ షరీఫ్‌ను క్రమం తప్పకుండా పారయణం చేస్తూ అనువాదంతో చదవాలి. ఒకవేళ లజ్నా ఉపశాఖకు చెందిన ఏదేని బాధ్యత మీపై ఉన్నచో సాధ్యమైనంత మేరకు దానిని నెరవేర్చుటకు ప్రయత్నించాలి. అన్నిటికంటే పెద్ద బాధ్యత ఏమిటనగా, మీ పిల్లలను అల్లాహ్ తాలాతో జోడించు విధముగా వారికి క్రమశిక్షణలు ఇవ్వాలి. అదే విధముగా మీ భర్తలకు “ నేను వఖ్ఫేనౌ మహిళను, కావున నన్ను నేను చక్కదిద్దుకుంటూ, కుటుంబ సభ్యులను, పిల్లలను చక్కదిద్ద వలసిన బాధ్యత నాపై ఉన్నది కావున ఈ బాధ్యతలో నీవు కూడ నాకు సహకరించుము” అనే విషయాన్ని కూడ తెలియజేయండి. ఎందుకనగా పిల్లల పెంపకం మరియు క్రమ శిక్షణ విషయంలో తల్లిదండ్రులు ఇరువురు కలసి మెలసిగా తమ పాత్రను పోషించనిచో పిల్లలకు సరైన క్రమశిక్షణను అలవర్చుకోరు. కుటుంబ బాధ్యతలలో అన్నిటి కంటే పెద్ద బాధ్యత ఇదే. ఈ బాధ్యతలను మీరు సరిగా నెరవేర్చినచో మీకు చాలా గొప్ప పుణ్యఫలం లభిస్తుంది.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు: ఒక మహిళ ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని,

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

"ఓ రసూలుల్లాహ్! మా భర్తలు సొంపాధించడం కోసం, జిహాద్ చేయడం కోసం వెళ్ళుతుంటారు. చందాలు కూడ చెల్లిస్తుంటారు. ఇతర పనులు కూడ వారు చేస్తుంటారు. వారు చేస్తున్న పనులను మహిళలము అయినా మేము ఇంట్లో కూర్చొని చేయలేక పోతున్నాము. కావున వారు చేస్తున్న జిహాద్ మరియు చందాల ప్రతిఫలము మాకు కూడ లభిస్తుందా?" అని విన్నవించుకున్నది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు కూడ లభిస్తుంది అని సమాధానం ఇచ్చారు. ఎందుకనగా మీరు మీ భర్తల కుటుంబాలను చాలా బాగా చూసుకుంటారు, వారి పిల్లలకు మంచి బుద్ధులు నేర్పిస్తారు, వారు బయటికి వెళ్ళినప్పుడు వారి పిల్లలను మంచిగా చూసుకుంటారు. ఫలితముగా ఉత్తమ వారసత్వం కొనసాగుతుంది. కావున ఆ కారణం చేత మీకు కూడ ఆ స్థాయిలోనే పుణ్యఫలం లభిస్తుంది. పైగా మీ భర్తలను ధార్మిక సేవల కొరకు పంపుతుంటారు. ఒకవేళ మీ భర్తలు ధార్మిక సేవలకు గాకుండా ఉధ్యోగాలకు వెళ్ళిన కూడ హదీస్‌లో తెల్పినట్లుగా మహిళలు కుటుంబ పర్యవేక్షకులుగా ఉంటారు. కావున వఖ్ఫేనౌ మహిళలు తమ పిల్లలను అహ్మదియ్యత్‌లో స్థిరముగా ఉండు నట్లుగా, అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచు కొనునట్లుగా చూడడమే వారి ప్రధాన బాధ్యత.

✿ ...మేము స్కూల్‌కు వెళ్ళుచున్నాము, కావున ఏ వయస్సులో మేము తలపై స్కార్ఫ్‌ను ధరించాలి? అని మరొక బాలిక ప్రశ్నించినది.

హుజూర్ అన్వర్ ఆ ప్రశ్నకు ఈ విధముగా సమాధానం ఇచ్చారు: మీరు 5 సంగల వయస్సుకు చేరుకున్నచో లగ్గీన్ లేకుండా ఫ్రాక్స్ వేసుకోకూడదు. మీ కాళ్ళు దుస్తువులతో నిండి ఉండాలి. ఇక నుండి మీ దుస్తువులు మీ శరీరా భాగాలన్నింటిని కప్పిపుచ్చు నట్లుగా ఉండాలనే భావన మీలో నెమ్మది నెమ్మదిగా కల్గుతూ ఉండాలి. భుజాలు, కాళ్ళు, వీపు భాగం కనిపించే ఫ్రాక్‌లను ధరించకూడదు. మరల మీరు 6 నుండి 7 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నప్పుడు లగ్గీన్ ధరించే స్కూల్‌కు వెళ్ళాలి. ఆ తరువాత మీరు 10 సంగ వయస్సుకు చేరుకున్నప్పుడు తలపై స్కార్ఫ్‌ను ధరించాలి. 11 సంగల వయస్సుకు చేరుకున్న తరువాత తల నుండి చాతి భాగంను కప్పిపుచ్చునట్లుగా స్కార్ఫ్‌ను నిండుగా ధరించాలి. చలి కాలంలో ఇక్కడి ఆస్ట్రేలియన్స్ కూడ స్కార్ఫ్‌లు ధరిస్తుంటారు. చలి అధికముగా ఉన్నప్పుడు ఇక్కడి వారు తమ చెవులను, ముఖాన్ని వస్త్రముతో చుట్టుకుంటారు. దానిని కూడ స్కార్ఫే అంటారు.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: కొంత మంది బాలికలు 10 సంవత్సరాల వయస్సులో కూడ చిన్న పిల్లలుగానే కనిపిస్తుంటారు, మరి కొంతమంది బాలికలు 10 సంవత్సరాల వయస్సులోనే 12 సంవత్సరాల పిల్లలుగా కనిపిస్తుంటారు. బాగా ఎత్తు పెరుగుతుంటారు. కావున ఒకవేళ అలాంటి బాలికలు పెద్దగా కనిపిస్తున్నచో వారు కూడ నిండుగా స్కార్ఫ్‌ను ధరించాలి. బాల్యం నుండే స్కార్ఫ్‌ను ధరించడం అలవాటు చేసుకున్నచో తరువాత సిగ్గుగా అనిపించదు. అలాకానిచో జీవితాంతం సిగ్గుపడుతూనే ఉంటారు. ఒకవేళ మీరు 12 సంగల వయస్సులో లేదా 13 సంగల వయస్సులో లేదా 14సంగల వయస్సులో స్కార్ఫ్ ధరిస్తాను అని ఆలోచించినచో అలా ఆలోచిస్తూనే ఉంటావు. చివరికి నీకు ఆ వయస్సులో సిగ్గు వేస్తుంది. పైగా ఈ వయస్సులో ఇప్పుడు ఒక్కసారిగా స్కార్ఫ్ ధరించినచో తోటి బాలికలు నన్ను చూసి నవ్వుకుంటారు, ఆట పట్టిస్తారు అని కారణాలు చెప్పవచ్చును. అందుకే బాల్యం నుండే స్కార్ఫ్ ధరించడం అలవర్చుకున్నచో లేదా 6, 7, 8 సంగల వయస్సులో ధరించడం అలవర్చుకున్న కూడ ఆ తరువాత మీ తోటివారి ముందు మీకు సిగ్గుగా అనిపించదు. కాని మీరు పెద్దగా కనిపించడం ప్రారంభం కాగానే పూర్తి స్థాయిలో స్కార్ఫ్‌ను తప్పకుండా ధరించాలి. మీ కోసం ఇదే శ్రేయస్కరం.

హాc వయస్సుకు వచ్చిన బాలికలు మాత్రం తమ భిడియాన్ని కాపాడుకోవడమే ముసుగు ఉద్దేశమనే విషయాన్ని తెలుసుకోవాలి. యూరోపియన్ మరియు పాశ్చాత్య దేశాల సాంస్కృతి, సాంప్రదాయాలలో భాగంగా ఇక్కడి పూర్వికులు పొడుగాటి దుస్తువులను ధరించేవారు. పొడుగాటి మేక్సీ ఫ్రాక్‌లను ధరించేవారు. కాని నేడు వీరు అర్ధనగ్నముగా తిరుగుతున్నారు. అసలు ఇక్కడ తలెత్తు ప్రశ్నఏమిటనగా, పురుషులు నిండు చొక్కాను, నిండు పాయింట్‌ను ధరించి, ఆపై కోటు వేసుకొని, టై కట్టుకున్నచో దానిని వెల్ డ్రెస్డ్ (సాంప్రదాయ దుస్తువులు) అంటారు. కాని మహిళలు చిన్న స్కర్ట్ ధరించినప్పుడే వెల్ డ్రెస్డ్ అంటారు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: వీరి సాంప్రదాయతత్వం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. పైగా పురుషుల వస్త్ర విధానంను చూడకూడదని అంటారు. మహిళలే స్వయముగా అర్ధనగ్న దుస్తువులను ధరించి తమను తామే అగౌరవ పర్చుకుంటున్నారు. కాని ఒక అహ్మదియ్య బాలిక, ఒక అహ్మదీయ్య మహిళ తమ భిడియాన్ని కాపాడుకోవడంలోనే తన గౌరవం ఉన్నదనే విషయాన్ని గ్రహించాలి. భిడియమే మహిళలకు ప్రాధాన్యత. ఈ భిడియమే ఇతరులు మీపై చెడు చూపు చూడకుండా అడ్డుకుంటుంది.

✿....గర్భవతిగా ఉన్న మహిళలు ఉత్తమ సంతానం కోసం అల్లాహ్ తాలాతో ఎలాంటి దుఆలు చేయాలి? అని మరొక వాఖిఫా ప్రశ్నించినది.

అందుకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: జన్మించేవారు బాలుడైనా లేకా బాలికైనా వారిని బుద్ధి మంతులుగా, ఉత్తములుగా, ధార్మికతను అనుసరించేవారిగా, ఆరోగ్యవంతులుగా, నాకు గాని, నా కుటుంబానికి గాని, జమాఅత్‌కు గాని తలవంపులు తీసుకరాని వారిగా, ధర్మపాలను అనుసరించు వారిగా తీర్చిదిద్దమని అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. హజ్రత్ మరియం(అ) గారి తల్లి దుఆ చేసినట్లుగా అనగా నా గర్భములో ఉన్న పసికందును నేను దైవానికి సమర్పిస్తున్నాను. సమర్పించుకోవడమనగా, ఓ అల్లాహ్! నీ ఆదేశాను సారంగా నడుచుకొనునట్లుగా,అందుకు అనుగుణముగా జీవించునట్లుగా సన్మార్గమును అవలంభించు వారిగా తీర్చుదిద్దుము. నేను నీ ధర్మము కొరకు నీకు సమర్పించుకుంటున్నాను అని నేను దుఆ చేయాలి.

ఇలా ప్రయత్నించాలి. అదే విధముగా పిల్లలు ధార్మికతపై స్థిరముగా ఉండాలని కూడ దుఆలు చేయాలి. ఇంతకు ముందు బాలుర తరగతిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశాన్ని చదివి వినిపించడం జరిగింది. అందులో "ధర్మాన్ని పొందడానికి ప్రయత్నించినచో ప్రపంచమే స్వయముగా లభిస్తుంది. కాని ఎవరైతే ప్రపంచాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుంటారో వారు కొద్ది మొత్తాన్ని సాధించి ఆ తరువాత ఎల్లప్పుడు ఆందోళనలో మునిగి ఉంటారు. ఈ రోజు ఇన్ని రూపాయలు తక్కువ సంపాదించాను. ఈ రోజు ఇన్ని రూపాయలు ఎక్కువ సంపాదించాను. ఈ రోజు బ్యాంక్ బ్యాలెన్స్ తగ్గిపోయింది. ఈ రోజు రక్తపోటు వచ్చింది. ఈ రోజు మదుమేహం వచ్చింది అనే ఆందోళనలోనే ఎల్లప్పుడు ఉంటారు. పైగా వారి ఈ ఆందోళనలు కూడ రోజురోజుకు పెరుగుతుంటాయి.' అని గలదు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: నాకు ఒక హిందూ వ్యక్తి తెలుసు. అతడు సింద్‌లోని కున్రీ అనే ప్రాంతంలో ఉంటాడు. అతడు ప్రజలకు అప్పులు ఇస్తుంటాడు. అతడు వడ్డిని రెట్టింపు చేస్తూ పోతుంటాడు. ప్రజలు అప్పుకోసం తమ భార్య పిల్లల బంగారు ఆభరణాలను కూడ తాకట్టు పెట్టుతుంటారు. అలా అతడు చాలా ఎక్కువ మొతాదులో బంగారాన్ని కూడబెట్టాడు. నాకు తెలిసి బహుశా అతడు 40 నుండి 50 కిలోల బంగారాన్ని తన ఇంట్లో నిలువ ఉంచ వచ్చును. బ్యాంక్ వారు దోచుకుంటారనే భయంతో ఆ బంగారాన్ని బ్యాంక్‌లో కూడ దాచిపెట్టేవాడు కాదు. అతడు భూమిలో ఒక గొయ్యి తీసి, అందులో ఒక చిన్న పాటి లాకర్‌గా కట్టించి అందులో బంగారాన్ని దాచి పెట్టేవాడు. దొంగలు ఎక్కడ త్రవ్వుకొని పోతారో అని దానిపైనే మంచం వేసుకొని రాత్రి వేళలో అక్కడే పడుకునేవాడు. బంగారం ఉన్నదా? లేదా? అని రాత్రివేళ పదే పదే నిద్రలేచి చూసుకునే వాడు. ఎవరైన బంగారాన్ని దొంగిలిస్తారనే భయంతోనే ఒక రోజు రాత్రి అతనికి గుండేపోటు వచ్చింది, వెంటనే చనిపోయాడు. బంగారం మొత్తం భూమిలోనే ఉండిపోయింది. అతడి కుమారుడు తిరుగుబోతు. అతడు బంగారాన్ని తీసి తనకు కావాలసిన విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తూ, ఉన్న బంగారాన్ని లేకుండా చేశాడు. అలా ఆ బంగారం ఎవరికి పనికి రాకుండా పోయింది. కావున ప్రశ్న పిల్లల కోసం ఎలాంటి దుఆలు చేయాలి? అని నీవు అడిగినా ప్రశ్నకు సమాధానం బుద్ధి మంతులు, ధార్మిక వంతులు కావాలని, దేవుని ప్రీతికి అనుగుణముగా నడుచుకొనువారు కావాలని దుఆలు చేయాలి. మొత్తానికి ఇలా దుఆలు చేయాలి. ఈ విధముగా పిల్లలకు క్రమ శిక్షణలు నేర్పించాలి.

---

**వ ఇన్నక ల అలా ఖులు కిన్ అజీమ్**

*అనువాదము:* నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావము పై నున్న వాడవు.

(అధ్యాయము అల్ ఖలమ్ : సూక్తి ;5)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 08, JUL 2021 Issue No. 27.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కొన్ని రోజుల క్రిందట **అల్ ఆయాతు బాదల్ మిఅతాని** అనే హదీసులో గల అంతరంగికం అనగా 13 వ శతాబ్దపు చివరలో మసీహ్ మౌవూద్ అవతరించును అను హదీసు భవములో కూడ నన్ను గూర్చి ఏమైన కలదా? అని నేను పరిశీలించగా నాకు ఆధ్యాత్మిక స్వప్నం ద్వారా క్రింద పేర్కోనబడిన ఈ నామము వైపు నా దృష్టిని మరల్చబడినది. చూడు 13వ శతాబ్దములో అవతరించబోయే మసీహ్ ఇతనే. ప్రారంభము నుండే మేము ఈ తేదినే నామములో అంతర్లీనం చేయడమైనది. ఆ నామము గులాం అహ్మద్ ఖాదియాన్. ఆ నామపు సంఖ్యల మెత్తం 1300. అంతేగాక ఈ ఖాదియాన్ ప్రాంతంలో నాకు తప్ప మరే వ్యక్తికి గులాం అహ్మద్ అను నామము లేదు. అంతే కాకుండ ఈ సమయంలో ఈ ప్రపంచం మెత్తంలో నా ఒక్కడికి తప్ప మరెవరికి గులాం అహ్మద్ ఖాదియాని అనే నామము లేదని నా హృదయంలో నాటబడినది. అంతేగాకా అల్లాహ్ తన అలవాటు ప్రకారం అనేక సంధర్భాలలో ఈ సేవకునిపై అధిక సంఖ్యలో రహస్యాలను, సంఖ్యా శాస్త్రములను, పదాలను బహిర్గత పరచెను. ఒకసారి నేను ఆదమ్ జన్మ సంవత్సరము గూర్చి ఆలోచించుచుండగా సూర–తుల్–అసర్ లోగల పదాల సంఖ్యను గమనించినచో అందులో నుండే జన్మ సంవత్సరము వస్తుందని నాకు సూచించడం జరిగినది.

మరొకసారి నేను నా గృహముతో అనుసంధానం చేయబడిన మస్జిద్ యొక్క తేదిని దైవ వాణి ద్వారా కనుగొన దల్చగా **ముబారకున్ వ ముబారికున్ వ కుల్లు అమ్రిమ్ ముబారకిన్ యుజ్అలు ఫీహీ** అని దైవవాణి అందినది. నేను ఈ సంచికలో ఏ మస్జిద్ ను గూర్చి వ్రాసినానో ఆ మస్జిద్యే ఇది. నా గృహము ఈ మస్జిద్ యెక్క తూర్పు దిశలోని జన సమూహము యొక్క చివరి మూలన మస్జిద్కు సమీపంలో, మరియు తూర్పు దిశలోనున్న మినార్ క్రింద మన మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం తెల్పినట్లుగా యున్నది.

ఇక రెండు రోజుల క్రిందటి విషయమునే చూడండి, ఒక వ్యక్తి మరణం గూర్చి సంఖ్యా శాస్త్రము ద్వారా నాకు సందేశమివ్వడం జరిగినది. దాని సారాంశము ఏమనగా **కల్బున్ యమూతు అలా కల్బిన్** అనగా అతను కుక్క, కావున కుక్క యొక్క సంఖ్యననుసరించి మరణించును. ఆ సంఖ్య 52 సంవత్సరములను సూచించుచున్నది. అనగా అతని వయస్సు 52 సం॥. అతను 52 సం॥ల వయస్సును మించి జీవించలేడు. ఎప్పుడైతే అతను 52 సం॥లకు చేరుకొనునో ఆ సంవత్సరములోనే మరణించును.

ఇప్పుడు నేను నా ప్రథమ ప్రస్థానం వైపు వచ్చెదను. మన సంఘం ఒక పవిత్రమైన సంఘం. ఈ సంఘం సమయానుకూలంగా భూమ్యాకాశముల దైవము నుండి పంపబడిన ఆ అవతార పురుషున్ని స్వీకరించినది.

వారి హృదయాలు స్వీకరించుటకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాలేదు. ఎందుకనగా వారు పుణ్యులు. అంతేగాకా దైవము కూడ వారిని ఎన్నుకొనెను. దానకర్ణుడు వారికి శక్తినిచ్చెను. ఇతరులకు ఇవ్వలేదు. మరియు వారి హృదయాలను తెరిచెను. ఇతరుల హృదయాలను తెరువలేదు. కావున ఎవరైతే స్వీకరించిరో వారికి అధికముగా అనుగ్రహించును. వారి వృద్ధి జరుగును. కాని ఎవరైతే స్వీకరించ లేదో వారి నుండి వారి వద్ద క్రితం నుండి ఉన్నది కూడ తీసుకోబడును. చాలా మంది పుణ్యాత్ములు ఈ కాలంను పొందుటకు తపించిపోయిరి, అయినను వారు పొందలేక పోయిరి. కాని దురదృష్టం ఏమిటంటే ఈ కాలపు ప్రజలు ఈ సమయాన్ని పొంది కూడ స్వీకరించలేక పోయిరి. వీరి స్థితిగతులను ఏ జాతి ప్రజలతో పోల్చవలెను. వీరికి ఈ ఉదాహారణయే సరియగును. ఒక చక్రవర్తి తన వాగ్దానము ప్రకారం ఒక పట్టణానికి ఒక అధికారిని నియమించి పంపెను. తద్వారా ఎవరు విధేయులు, ఎవరు అవిధేయులో వాస్తవంగా తెలుసుకోదల్చెను. మరియు వారి మధ్యలో కొనసాగుచున్న జగడములన్నింటిని పరిష్కరించదల్చెను. అందకని ఆ అధికారి నిశ్చయంగా సమయానుకూలంగానే విచ్చేసెను. మరియు అతను తన ప్రభువు నామమున సందేశము అందించెను. అందరిని సన్మార్గం వైపు ఆహ్వానించెను, అంతేగాకా తానే న్యాయ నిర్ణేతనని ప్రకటించుకొనెను. అయినప్పటికి వారు అతను ప్రభుత్వ అధికారియేనా అని అనుమానించ సాగిరి. అప్పుడు తాను కేవలం ప్రభుత్వ అధికారులతో సాధ్యమయ్యే నిదర్శనమునే చూపించెను. అయినను వారు నమ్మలేదు, వారిని విశ్వసించలేదు. అంతేగాకా వారిని ధిక్కార భావంతో చూడసాగిరి. వారు తమను తామే ఉన్నతులమని భావించుకొనసాగిరి. అతను న్యాయ నిర్ణేతయని అంగీకరించలేక పోయిరి. పైగా వారిని పట్టుకొని కించపర్చ సాగిరి. అతని ముఖంపై ఉమ్మివేసిరి. అతనిని కొట్టుటకు పరుగెత్తిరి. అంతేగాకా వారిని దారుణంగా అవమాన పరిచిరి, అగౌరవ పరిచిరి. చాలా అసభ్యకర మాటలతో అతనిని తిరస్కరించిరి. అప్పుడు అతని కొరకు సిద్ధపరచిన తన ఆయుధాలన్నింటిని అతను తీసుకొని తన చక్రవర్తి వద్దకు తిరిగి వెళ్ళెను. కాని ఆ ప్రజలు ఎవరైతే అతనిని హింసించిరో వారు మరొక న్యాయ నిర్ణేత రాక కోసం ఎదురు చూడసాగిరి. అంతేగాక వారు అతను న్యాయ నిర్ణేత కాదని, విచ్చేయు అతను మరొకరని, అతని కోసమె మన మందరం ఎదురు చూడవలెనని మూర్ఖత్వపు ధోరిణి అవలంభించి, తప్పుడు ఆలోచనలపై ఏకాభిప్రాయమయ్యిరి. అందుకని వారు ఆ రోజంత అతని కోసం ఎదురు చూడసాగిరి. ఎప్పుడు వస్తాడని నిల్చోని, నిల్చోని చూడసాగిరి. వారి చక్రవర్తి ఇచ్చిన వాగ్దానమును పదే పదే గుర్తు చేసుకోసాగిరి. ఎదురు చూస్తు చూస్తు ఉండగా చివరికి సూర్యుడు అస్తమించసాగెను కాని ఎవ్వరు రాలేక పోయిరి. చివరికి సాయంత్రపు సమయాన చాలా మంది పోలిసు సైనికులు చాలా సంకెళ్ళతో వచ్చిరి. వారు రావడంతోనే ఆ దుష్టుల పట్టణంపై విరుచుకుపడిరి. ఆ తదుపరి ఒక్కొక్కరిని పట్టుకొని సంకెళ్ళు వేసిరి, వారందరిని సర్వోన్నత న్యాయ స్థానం వైపుకు శాసన ఉల్లంఘణ, ప్రభుత్వ అధికారిని దిక్కరించిన అభియోగాల క్రింద తీసుకవెళ్ళిరి. అచట వారికి ఏ శిక్షలకైతే వారు అర్హులో ఆ శిక్షలు వారికి విధించబడెను.

కావున నేను నిజమును తెలుపుచున్నాను. ఈ పరిస్థితియే ఈ కాలపు క్రూరులకు, తిరస్కృతులకు వచ్చును. ప్రతి ఒక్కరు తమ దుర్భాషల ద్వారా, దుష్టవ్రాతల ద్వారా, దుష్ట కర్మల ద్వారా బంధింపబడుదురు. ఆలకించే వారందరు శ్రద్ధగా ఆలకించండి. *(ఇజాలే అవ్హాం రుహాని ఖజాయిన్, సంపుటి 3, పుట 189-191)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇలా తెల్పిరి. ఇచట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ చర్యలను ధార్మికం నుండి వేరు చెసిరి. వారి నోటి ద్వారా అల్లాహ్ మరియు ప్రవక్తల ఆదేశాలను ఉచ్చరించబడినను, వారు అల్లాహ్ యెక్క ప్రవక్త అయినప్పటికిని ప్రపంచమును ప్రపంచ చర్యలుగా భావించి ఈ విషయంలో మీరు నాకన్న అధికంగా తెలిసిన వారు అనిరి. కాని నేటి మౌల్వీలు వారి నోటి ద్వారా వారి అంతర్గత మాటలు వెలువడినను వాటిని అనుసరించనిచో ఇస్లాం ధర్మము నుండి బహిష్కరణ, మరియు అవిశ్వాసులు, మార్గ భ్రష్టులు అనే ఫత్వాలను తెరపైకి తెస్తారు.

రెండవ వైపు ఈ పాశ్చాత్య లేదా ప్రగతి సాధించిన వర్గముల వారున్నారు. వారి దృష్టిలో ధర్మమును నమ్మవలసిన అవసరము లేకున్నను, ధర్మ బోధనల మీద గౌరవము లేకున్నను, ప్రవర్తనల పట్ల గౌరవము లేకున్నను, వారు ప్రతి విషయమును ప్రాపంచికమందురు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ప్రకారం వారి విజ్ఞానులు ఇట్లందురు. దేవుడు మానవున్ని ఎలా పుట్టించెనను ప్రశ్న కాదు, మానవుడు దేవున్ని ఎలా పుట్టించెనను ప్రశ్న నేటి కాలములో ఉత్పన్నమగును. అల్లాహ్ క్షమించుగాక! వారి దృష్టిలో దైవమును మానవుడు సృష్టించాడనే ఆలోచన గలదు. ఒక వేళ దేవుని అస్థిత్వం ఉన్నదని నిర్ధారణ అయినచో అది మానవ మేధస్సు యెక్క అభివృద్ధిగానే భావించబడుచున్నది. అంతకు మించి మరొకటి లేదు. వారి దృష్టిలో మానవుడు ఒక మంచి ఆదర్శవంతుడి అన్వేషణలో ఉండగా వారికి మానవునిలో వారి ఆలోచనలకు అనుగుణమైనటు వంటి ఆదర్శవంతుడు లభించకపోవడంతో వారు మానవులకు అతీతమైన ఒక రూపాన్ని ఏర్పర్చుకొనిరి. ఉహాగానాలలో ఒకరూపాన్ని కల్పించుకొనిరి. ఆ రూపాన్ని శిల్పించడంలో ప్రధమముగా వారు సఫలీకృతులు కాకపోవడం వలన క్రమ క్రమంగా ఆలోచించుకుంటు చాలా వృద్ధి సాధించి ఒక పరిపూర్ణమైన రూపాన్ని శిల్పించడం జరిగినది. ఆ శిల్పానికే దైవమని నామకరణం చేయడమైనది. ఇది ఆ కాలపు తత్వవేత్తల దృష్టిలో గల దేవుని చరిత్ర. నేడు కూడ చాలా జనులు దీనినే చరిత్రగా చెప్పుకోవడం జరుగుతుంది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz